వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

శనివారం 2, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



16లో.. జిల్లా వైద్యాధికారి అంబరీష

# కొత్త రేషన్ కార్డుల్లేవ్!



**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:** అంగట్లో అన్ని ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తయారైంది జిల్లాలో రేషన్ కార్డుల వ్యవహారం. రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో జిల్లాలో రేషన్ బియ్యం రాక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా రేషన్ కార్డులలో ఇతర కుటుంబ సభ్యుల పేర్లను చేర్చకపోవడంతో తిప్పలు ఎదురవుతున్నాయి. ఒకవైపు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం, మరోవైపు పాత రేషన్ కార్డులలో చేర్పులు, మార్పులు చేయక పోవడంతో అర్హులైన లబ్దిదారులు నిరాశకు గురవుతున్నారు.

2 లో..

పాతకార్డుల్లో మార్పుల్లేవ్...!!

కొత్త కోడళ్లకు దక్కని రేషన్

అర్హులైన లబ్దిదారులకు తప్పని ఇక్కట్లు

## నేడు, రేపు ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెన్ డే



16లో..

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఈనెల 2, 3వ తేదీలు (శని, ఆదివారము) రెండురోజులు ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెన్ డే నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓటరు జాబితాలో పౌరులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి



16లో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన వారే నమోదు చేసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్

## బీజేపీ కన్నుసన్నల్లోనే బీఆర్ఎస్ పార్టీ



16లో..

వీటి ఓటమియే సీపీఐ లక్ష్యం

సీపీఐ జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

జనగామ టౌన్, ప్రభాతవార్త :

అధికార దాహం కొరకు బీజేపీ చేస్తున్న కుటిలయత్నాలకు తట్టుకోలేక బీజేపీకి లొంగిపోయి వారి కనుసన్నల్లో పనిచేస్తున్న బీఆర్ఎస్, బీజేపీని ఈ రాబోయే ఎన్నికల్లో ఓడించడానికి

## కోట్ల నిధులు కొల్లగొట్టిన ఘనులు!



2 లో..

ఏజెన్సీలో తునికాకు బోనస్ కలకలం

అటవీ శాఖ ఉన్నతాధికారులే చేతివాటం చూపారా ..?

రైతుల బ్యాంకు ఖాతాల్లో భారీగా నగదు

పదినిముషాల వ్యవధిలోనే మాయమైన నిధులు

ఏం మాయ చేశారోనని ప్రజల్లో గందరగోళం

బ్యాంకుల వద్దకు వచ్చిన కూలీలతో అధికారుల అవస్థలు

**మేడారం, ప్రభాతవార్త :** అటవీశాఖలో కోట్ల నిధులు కొల్లగొట్టిన ఘనుల్లో ఉన్నతాధికారుల పాత్ర పై ఆరోపణలు వినిపిస్తున్నాయి. తునికాకు సేకరించిన కూలీలకు 2009 నుండి 2021 దాక బోనస్ డబ్బులు రావాల్సి ఉంది. 2022లో బోనస్ డబ్బులు వచ్చాయని తెలిసింది.

# కొత్త రేషన్ కార్డుల్లేవ్..!

మొదటి పేజీ తరువాయి

**జిల్లావ్యాప్తంగా ఉన్న ఆహార భద్రతా కార్డులు...**

నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన 991 రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల పేదలకు ఉచిత బియ్యం, రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది. రేషన్ బియా య్యన్ని పౌరసరఫరా శాఖ ద్వారా పంపిణీ చేస్తున్నారు.

**కొత్త కోడళ్లకు దక్కని రేషన్..**

రేషన్ కార్డులో (ఆహారభద్రతాకార్డు) పేర్లను సులభంగా తొలగిస్తున్నా. ..అదేస్థాయిలో పేర్ల చేర్పును చేపట్టకపోవడంతో పుట్టింటి నుంచి మెట్టింటికి వెళ్లిన కొత్త కోడళ్లకు రేషన్ కోటా దక్కని పరిస్తితి ఎదురవుతుంది. వివాహమై ఇంటిపేరు మారిన రేషన్ కార్డులో మాత్రం పేరు నమోదు కావడ ం లేదు. జిల్లాలో వేల మంది కొత్త కోడళ్ల పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సరైన సమాచారం ఇవ్వలేని పరిస్థితి ఈ విషయమై మూడేళ్లుగా దరఖాస్తులు పేరుకుపోయాయని తెలుస్తోంది. పేర్ల తొలగింపు ప్రక్రియ మాత్రం నిరంతరం కొనసాగుతుంది. పేరు నమోదుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్‌ను ప్రభుత్వం లాక్ చేయడంతో సమస్య ఏర ్పడుతుంది.

**పేరుకుపోయిన దరఖాస్తులు ...**

పెళ్లికాగానే కార్డుల నుంచి పేర్లు తొలగుతాయని కొందరు యువతులు స్వచ్ఛందంగా దరఖాసు ్త చేసుకుంటున్నారు. వారి పేరుతో ఉన్న యూనిట్‌ను అధికారులు తొలగిస్తున్నారు. అత్తారింటి కార్డులో పేరు చేర్చే ఆప్షన్ లేకపోవడంతో కొందరు తొలగింపును అంగీకరించడం లేదు. సదరు కార్డులు అలాగే కొనసాగుతుండగా పలు గ్రామాలలో పేర్లు తొలగించాలని తహసిల్దార్లకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు విచారణ చేసి తొలగిస్తున్నారు. మూడేళ్ల వ్యవధిలో రేషన్ కార్డులో ఒక్క పేరు కూడా చేర్చలేదని అధికారులు అంటున్నారు. కొత్తగా పెళ్ళి ్ల, వేరు కాపురం ఉంటున్న వారు కొత్త కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుల సంఖ్య కూడా భారీగానే ఉంది.

**తొలగింపులు సులువే..**

ఐదేళ్లలో మరణించిన వారి పేర్లు ఇంకా కొనసాగుతుండటంతో యూనిట్ల సంఖ్య అలాగే ఉండటంవలన రేషన్ పక్కదారి పట్టే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. కొత్తగా పెళ్లయిన వారు, మృతి చెందిన వారి వివరాలు సేకరించి తొలగిస్తున్నారు. పెళ్లి అయిన వెంటనే పేరు తొలగింపునకు స్థానికంగా మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత గిర్దావర్ విచారణ చేసి తహసిల్దార్ లాగిన్‌కు పంపిస్తారు. పేరు తొలగించినట్లు తహసిల్దార్ జారీ చేసిన ధృవీకరణ పత్రం తీసుకొని డిఎస్‌వో కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. విచారణ చేసి పేరు చేరుస్తారు. దీనికి కమీషనరేట్ నుంచి ప్రత్యేక అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కూడా అత్తారింటికి ఉన్న కార్డులో మాత్రమే పేరుచేరుతుంది. కొత్తగా పెళ్లయిన జంటకు మాత్రం కార్డు జారీ అయ్యే అవకాశం లేదు. ప్రభుత్వం ఆప ్షన్ ఇస్తే పరిశీలించి నమోదు చేస్తామని సంబంధిత అధికారులు అంటున్నారు.

# కోట్ల నిధులు కొల్లగొట్టిన ఘనులు!



(మొదటి పేజీ తరువాయి..)

కూలీలకు మీ బ్యాంకు ఖాతాలలో పడతాయని తెలవడంతో కూలీలు ఆందోళన చెందారు. పంట రుణాలు అప్పులు ఉన్నాయి. ఈ డబ్బులను బ్యాంకు అధికారులు నిలిపివేసి ఇవ్వరని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ఆకు సేకరించిన కూలీలకు కాంట్రాక్ట్ ఇచ్చే డబ్బులు బ్యాంకుల్లోనే జమ చేశారు. ఇదిలా ఉండగా ఈ ఆందోళన నుండి కూలీలు తేరుకున్నారు. మే, జూన్ నెలల్లో ముగిసింది. ఈ క్రమంలో మళ్ళీ మరొక గందరగోళానికి అటవీ శాఖ ఉన్నతాధికారులు తెరలేపారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమకావడం చర్చనీయాంశంగా మారింది. కెనరా బ్యాంకు, స్టేట్ బ్యాంకు, కేజీబీ సహకార బ్యాంకు వివిధ రకాల బ్యాంకుల్లో జమ అయినట్లు ఆ నోటా .. ఈ నోటా వెలుగులోకి వచ్చింది.

**ఏం మాయ చేశారో ?**

ప్రజల్లో గందరగోళం నెలకొనడానికి అటవీ శాఖ చేసిన ఘనకార్యమే దీనికి దోహద పడిందని ఆరోపణలు వస్తున్నాయి. పలు గ్రామాల్లో రైతులకు చెందిన మొబైల్‌లో మెసేజ్ రావడం, బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయంటే నాకు కూడా పడినట్లు మెసేజ్ వచ్చిందన్న విషయం ఆ నోట .. ఈ నోట అన్ని గ్రామాలకు పాకింది. ఇదిలా ఉండగా ఏటూరునాగారం మండల కేంద్రంలో స్టేట్ బ్యాంకు వద్దకు వచ్చిన కన్నాయిగూడెం, ఎక్కెల గ్రామస్తులకు, డబ్బులు రూ.50వేలు నుండి రూ.1లక్ష వరకు పడ్డాయని మెసేజ్ రావడంతో వెళ్ళి బ్యాంకు ఖాతాలో చూస్తే 10 నిమిషాలకే డబ్బులు మాయం అయ్యాయి. సంబంధిత వ్యక్తులు ఆందోళన చెందారు. ఇదే సంఘటన పలు గ్రామాల్లో చోటుచేసుకుంటుంది. అంతేకాకుండా డబ్బులు వచ్చిన కూలీలు వివిధ బ్యాంకుల వద్దకు వెళ్ళగా కూలీలతో బ్యాంకుల్లో కిక్కిరిసిపోయారు. బ్యాంకు అదికారులు కూలీల డబ్బులను ఆన్‌లైన్‌లో చూడలేక అవస్థలు పడుతున్నారు. వారం రోజులుగా ఈ తునికాకు బోనస్ డబ్బుల పేరుతో వచ్చిన కూలీలతో బ్యాంకు అదికారులు విసుగు చెందుతున్నారు. అంతేకాకుండా తునికాకు బోనస్ రాని కూలీలు అందరూ జమ అయ్యి రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. తునికాకు డబ్బులు తమకెందుకు రావని అటవీ శాఖ ఉన్నతాధికారులు లక్షల డబ్బులను గోల్‌మాల్ చేశారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా తునికాకు బోనస్ అని పేరు చెప్పుకుంటూ తునికాకు సేకరించని వాళ్ళకు ఖాతాల్లో వేలకు వేలు, లక్షలు పడడం ఏమిటని ప్రశ్నించారు. మండల స్థాయి అటవీ శాఖ అధికారులను ప్రశ్నించగా ఆ విషయం తమకు తెలియదని, హైద్రాబాద్‌కు చెందిన మొబైల్ టీం వాళ్ళే ఈ డబ్బులు వేస్తున్నట్లు తమకు తెలిసిందని మొఖం చాటేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి కోట్లాది రూపాయలను ఫారెస్టు ఉన్నతాధికారులు దుబార చేశారనే ఆరోపణలు వస్తున్నాయి.

# అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అర్హులు ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి, రానున్న ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ఓటు ప్రాముఖ్యతను, ఓటరు నమోదు, ఓటు హక్కు సద్వినియోగంపై కల్పించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టామని, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు సహకరించి, పక్కా ఓటరు జాబితా రూపకల్పనకు గాను తోడ్పడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హులు అందరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకొని ఉండాలని తెలుపుతూ, ఓటు ప్రాముఖ్యతను వివరించారు. సెప్టెంబర్ 2, 3 తేదీలలో జిలాలలోని ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రత్యేక



క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతీ ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, వెబ్‌సైట్, ఓటర్స్ హెల్ప్‌లైన్, ముబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చూసుకొని, లేని పక్షంలో తప్పనిసరిగా నూతన ఓటరుగా నమోదుచేసుకొని ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్, తహశీల్దార్, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులున్నారు.

## సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతీ పోలింగ్ కేంద్రంలో ఓటరు ప్రత్యేక క్యాంప్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిని వినియోగించుకొని ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని స్థానిక బూత్ స్థాయి అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని, అలాగే వెబ్ సైట్, ఓటర్స్ హెల్ప్ లైన్ ముబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చేసుకోవాలని, పేరు లేని పక్షంలో ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు వివరాలలో సవరణలు అవసరమైతే ఫారం 8 నింపి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు.

## వజ్రోత్సవాల ముగింపులో పాల్గొన్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** 75 సంవత్సరాల స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## అల్ఫోర్స్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త :** దశవతారాలలో శ్రీకృష్ణుడు ఒకటి అని యావత్ జగత్తుకు ధర్మరక్షకుడిగా వ్యవహరిస్తారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్‌రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్టలో పండుగ వాతావరణం తలపించే విధంగా నిర్వహిస్తున్నటువంటి ఆల్ఫోర్స్ ఉట్టి ఉత్సవ్ పేరుతో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై శాస్త్రోత్తంగా వేదమంత్రాల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి శ్రీకృష్ణుని చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. శ్రీకృష్ణాష్ణమి చాలా విశిష్టమైన చరిత్ర గలదని తెలుపుతూ శ్రీకృష్ణుడు తల్లిప్రేమ నిర్వచనంగా ప్రేమ ఆప్యాయతకు ప్రతిబింబం అని చెప్పారు. శ్రీ కృష్ణుని చేష్టలు చాలా ఆలోచింపజేసే విధంగా ఉంటాయని, ఆనందాన్ని వెదజల్లుతాయని తెలుపుతూ శ్రీకృష్ణ జన్మవృత్తాంతం చాలా కీలకమైన ఘట్టమని చెప్పారు. విశేషంగా ధర్మ పోరాటానికి శ్రీకృష్ణుడు చేసిన కృషి నేటికి నిదర్శనం అని తెలిపారు. వారి చరిత్ర ఆధారంగా రచించిన శ్రీమథ్‌భగీవద్గీత పఠించడం వలన పలు రోగాల నుండి విముక్తి పొందుతామని పేర్కొన్నారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం పఠించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ అందులో శ్లోకాలు, అర్థాలు తెలుసుకున్నట్లయితే ఎన్నో అడ్డంకులు తొలగిపోతాయని సుఖంగా జీవిస్తామని తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన హేమ్ ముకుందా .. మేరా ముకుందా, రాధే .. రాధే .. బోలో రాధే .. క్రిష్ణ నృత్యాలు, ప్రత్యేకంగా వెన్నెదొంగ కృష్ణుడు – వచ్చాడే మా వైపు నాటిక చాలా ఆత్యంతం ఆకట్టుకోవడమే కాకుండా విద్యార్థులు ఆలపించినటువంటి శ్రీకృష్ణ లీలామృతం గేయం అలరించింది. పాఠశాలలో ఏర్పాటుచేసినటువంటి సాంప్రదాయ ఉట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఉట్టి వేడుకల్లో చాలా ఉత్సహాన్ని ప్రదర్శించి ఉట్టిని కొట్టారు. సుమారు 150 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని వేషధారణలతో విచ్చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడిన దొంగలు అరెస్ట్



**ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ కె.శ్రీధర్ రావు**

వరంగల్ క్రైం సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త): జల్సాలకు అలవాటు పడి వరుస దొంగతనాలు చేస్తున్న యవకులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ కె.శ్రీధర్ రావు తెలిపారు. శుక్రవారం స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు, మూడు రోజులుగా ఆగి ఉన్న ట్రాక్టర్ బ్యాటరీలను దొంగిలించిన వ్యక్తులను అరెస్ట్ చేశామని అన్నారు. ట్రాక్టర్ యజమానులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు, చేసి, దర్యాప్తు చేపపట్టిన అనంతరం ధర్మసాగర్ సాయిపేట క్రాస్ రోడ్డు వద్ద వాహన తనకీలు చేస్తూ ట్రాక్టర్ బ్యాటరీలను దొంగిలించి పారిపోతున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. నిందితుల్లో అంబాల మహేష్ 21, కుమ్మరి ప్రవీణ్ 22, భాస్కుల అఖిల్ 21, మారపాక అనూప్ కుమార్ 23, నటుగురూ యువకులే అన్నారు. విచారణ అనంతరం యవకులను పట్టుకొని జుడీసియల్ కస్టడీ నిమిత్తం జైల్కి తరలించామని నిందితుల నుండి 50 వేల విలువగల 06 ట్రాక్టర్ బ్యాటరీలు, 01 గ్యాస్ సిలెండర్, 01 టి ఫ్యాన్స్ రికవరీ చేశామని అన్నారు. ఈ సమావేశంలో స్టేషన్ ఎస్సైలు బి.రాజు, పి.ఫిలిప్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విధానంతోనే గొర్రెల పంపిణీలో అవినీతి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అనుసరిస్తున్న విధానాల మూలంగానే గొర్రెల పంపిణీలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రెండో విడుత గొర్రెల పంపిణీ నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉందన్నారు. అర్హులైన వారికి ఓ పద్ధతి ప్రకారం ఇవ్వాల్సింది పోయి అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సూచనలు, సలహాలను పాటిస్తున్న అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో నిరుపేద గొల్ల కురుమలకు అన్యాయం జరిగే పరిస్థితి ఉందన్నారు. ఇందులో ఎమ్మెల్యే జోక్యం చేసుకోవడం తగదన్నారు. అధికారులే నిష్పక్షపాతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి గొర్రెల కాపరులకు చేయూతనివ్వాలన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం




నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. సీపీఎం పార్టీ వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నర్సంపేటలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ సంపదను కారు చౌకగా ఆదాని, అంబానీలకు అప్పచెప్పడాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తు చదువుకున్న యువతి యువకులు ఉద్యోగాలు కల్పించకుండా దేశంలో నిరుద్యోగాన్ని పెంచుతున్నాయన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు, పెంచి పేద మధ్యతరగతి ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నాయని, రాబోయే జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ ధరలను కొంతమేర తగ్గించి తిరిగి మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడని ప్రజలు చైతన్యవంతులై మోడిని ఇంటికి పంపించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని కేసిఆర్ ప్రభుత్వం అమలు గాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపి రమణ, ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, అనంతగిరి రవి, ఎం.ప్రత్యేష, కందికొండ రాజు, పరికి మధూకర్, బుర్రి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ వేయకపోతే తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వ పాలన భూస్థాపితం చేస్తాం




నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం డీఎస్సీ పట్ల అనుసరిస్తున్న నిరంకుశ మొండి వైఖరి విడనాడి తక్షణమే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకపోతే తెలంగాణ కేసిఆర్ ప్రభుత్వ పాలనను భూస్థాపితం చేస్తామని పిడిఎస్‌యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, పివైఎల్ జిల్లా కార్యదర్శి దనసరి సరేష్‌లు అన్నారు. శుక్రవారం పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు మధ్య వాగ్వావాదం, విద్యార్థి సంఘం నాయకుల అరెస్టు ఖండిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) ఆధ్వర్యంలో డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ఆరు రోజుల క్రితం 5089 పోస్టులతో వేసిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దు చేసి గత అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన 13,089 పోస్టులతో పాటు ఉపాధ్యాయుల సర్దుబాటు అనంతరం మిగిలిన 9వేల ఉపాధ్యాయ పోస్టులను కలిపి మెగా డీఎస్సి నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కోశాధికారి కొమ్ముక రవి, పివైఎల్ నాయకులు కళ్యాణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌రిపేర్ షాపులో చోరి

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బధితుడు**



నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త సెల్ రిపేర్ షాపులో చోరి జరిగి సుమారు 50వేల రూపాయల విలువ గల సెల్లులు, సామాగ్రి అపహరణకు గురైన సంఘటన మండల కేంద్రంలోని గురువారం రాత్రి చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఒడేల శివకుమార్ తన ఇంట్లోని సెల్ రిపేర్ షాపు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో రాఖీ పండుగ సందర్భంగా తన అత్తారింటికి వెళ్లి ఇదే రోజు రాత్రి సుమారు 11గంటల సమయంలో తన ఇల్లు చేరుకున్నాడు. ఈ లోపే తన మొబైల్ షాపు షెటర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పైకి లేపి షాపులో చొరబడి దాదాపు 50 వేల రూపాయల విలువ గల రిపేర్ వచ్చిన సెల్లులతో పాటు కొంత సమాగ్రిని అపహరించినట్లు బాధితుడు శివకుమార్ పేర్కొన్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ ఎన్.నగేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# వీవోఏలకు వేతనం పెంచడం హర్షనీయం



నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త మహిళా సంఘాలలో తాత్కాలికంగా విధులు కొనసాగిస్తున్న వీవోఏలకు ముఖ్యమంత్రి కేసిఆర్ వేతనం పెంచడం హర్షనీయమని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మథర్‌థెరిస్సా మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఊటుకూరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు అభివృద్ధికి సహకరించే ప్రతిశాఖ అధికారులకు ఏదో రకమైన లబ్ధిని చేకూర్చడమే గాక ఉద్యోగులను తాత్కాలిక ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వేతనాలు పెంచే కార్యక్రమం చేపట్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పాలకమండలి సభ్యులు, వీవోఏలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలను చేసే పార్టీలోకి చేరికలు



నెక్కొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను, ఫలాలను చూసే బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు నాంపెల్లి శ్రీను, శీలం వెంకన్నతో పాటు ముగ్గురు వార్డు మెంబర్లు, సుమారు వంద కుటుంబాలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, చల్ల చెన్నకేశవరెడ్డి, సంగాని సూరయ్య, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి, దాసరి శ్రీనివాస్, సర్పంచ్‌లు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవూరి జన్మదిన వేడుకలు



నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు నర్సంపేట పట్టణంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ జులూరి మనీష్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నరసింహరాములు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, వరంగల్ జిల్లా మహిళా మోర్చా ప్రతినిధి చిలువేరు రజిని భారతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఐక్యవేదిక ఏగ్రీవ ఎన్నిక

నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో శుక్రవారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న బొట్ల నరేష్, దళితరత్న కల్లేపెల్లి ప్రణయ్‌దీప్‌లు మాట్లాడుతూ నేడు ప్రతి వ్యక్తి ప్రపంచ మేధావి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య విప్లవ జ్యోతి భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. అనంతరం విద్యార్థి ఐక్యవేదిక కన్వీనర్‌గా మొగిళిచర్ల సందీప్, కో కన్వీనర్లుగా సదరం వినయ్‌భాస్కర్, కే రవి, మంచాల హరినాథ్, గౌరవ అధ్యక్షులుగా దళితరత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, రవి, ప్రణయ్, వినయ్, రవీందర్, కృష్ణ, రవితేజ, రాజు,ప్రసాద్, హరినాథ్, ఈశ్వర్, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని కులాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం..

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-గణపురం చెరువులో రూ.23లక్షలతో 1420000చేప పిల్లలు,**

**17లక్షల వ్యయంతో 707000 రొయ్య పిల్లల విడుదల**



గణపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

అన్ని కులాల అభివృద్దే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణా రెడ్డి అన్నారు. గణపురం మండల కేంద్రం లోని గణపసముద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ అభివృద్ధికి అందజేసిన టువంటి రూ.23లక్షల వ్యయంతో 1420 000చేప పిల్లలను, 17లక్షల వ్యయంతో 707000రొయ్య పిల్లలను ఎమ్మెల్యే విడుదల చేశారు. సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యశాఖ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశాడని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. ఇటీవల అకాల వర్షాలతో జిల్లా వ్యాప్తంగా చాలా చెరువులు దెబ్బతిన్న తరుణంలో జిల్లాలో ఉన్న ప్రధాన చెరువులలో పెంచుతున్నటువంటి చేప పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సంఘాలకు తెలిపారు. అనంతరం గణపురం మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మీ హెర్బల్ న్యూట్రీషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మండల అధ్యక్షుడు పోలసాని లక్ష్మీనరసింహా రావు, సొసైటీ ఛైర్మన్ పూర్ణచంద్రా రెడ్డి, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్,మండ అశోక్ రెడ్డి, పొనగంటి మలహలరావు, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మత్స్యశాఖ ఛైర్మన్ మునిగాల రమేష్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంభయ్య, టైన్ ప్రసిడెంట్ గుర్రం తిరుపతి, గాజర్ల చింటు, ఎండి హాఫీస్, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




## పోచమ్మతల్లికి తొలి బోనం సమర్పణ..

**-అమ్మవారికి పట్టు వస్త్రాలతో అలంకరణ**



గణపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

గణపురం మండలకేంద్రంలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం విశ్వబ్రాహ్మణ కుల పెద్దల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు, మహిళలు తొలి బోనాలను సమ ర్పించారు. విశ్వబ్రాహ్మణుల ఆచారం ప్రకారం మొదట అమ్మవారి ఆలయాన్ని శుద్ధి చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి పూజా కార్య క్రమాలను నిర్వహించారు. శుక్రవారం నుండి పోచమ్మతల్లి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాల బోనాల పండుగకు అంకురార్పణ జరిగింది. నేటి నుండి శ్రావణ మాసంలో పోచమ్మతల్లికి ప్రజలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులను చెల్లించుకోనున్నారు.

# నియోజకవర్గంలో కుటుంబ.. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతున్నాయి

**-కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి -రానున్న ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం -బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి**

**-నియంత పాలన నుండి విముక్తి కల్పించాలని అంబేద్కర్ విగ్రహంకు వినతి**

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో నియంతపాలన కొన సాగుతుందని ప్రజాస్వామ్యపాలన కొరవడిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ ఎంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి నియంతల పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కీర్తిరెడ్డి విలేకరుల సమావేశంలో మాటా డుతూ..భూపాలపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఒక్కరా లేక ఇద్దరా లేక ముగ్గురా అర్థం కావడం లేదన్నారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడారు. భూపాలపల్లి నియోజకవర్గంలో సైతం కుటుంబపాలన కొనసాగుతుందని, కుటుంబ పాలన నుండి రాష్ట్ర, జిల్లా ప్రజలకు విముక్తి కల్పించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతినందించారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే కుమారుడు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే సతీమణి పక్క జిల్లాకు జడ్పీ ఛైర్పర్సన్ కాగా భూపాలపల్లి జిల్లాకు ఛైర్మన్గా అధికారం చెలయిస్తూ జిల్లాకు సంబంధించిన జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీకి మర్యాద ఇవ్వకుండా వీరే ఆధికారాన్ని మర్యాదలను పొందుతున్నారన్నారు. ఎమ్మెల్యే గండ్ర తన రాజకీయ జీవితంలో అన్ని పార్టీలు మారి కల్తీ రాజకీయాలు చేస్తూ వ్యక్తిగతంలగా వ్యాపా రాలలో కల్తీ వ్యాపారాలు చేస్తూ ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీలో ఎమ్మెల్యేగా చేరి ప్రజల మనోభావాలను దెబ్బతీసిన ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని కీర్తిరెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో కీర్తిరెడ్డి నాకు చెల్లెలు అవుతుందని మేమంతా ఒకటే అని చెప్పి అబద్ధపు ప్రచారాలు చేసి ప్రజలను అయోమయానికి గురిచేసి దొడ్డిదారిన గెలిచారని అన్నారు. ఈసారి కూడా అదేవిధంగా ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యేకు మాకు ఎలాంటి బంధుత్వాలు లేవని అలాంటి అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కీర్తిరెడ్డి కోరారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టి ప్రజలకు సుపరిపాలన అందించాలని కుటుంబ పరిపాలనను తరిమికొట్టడానికి ముందుకు వస్తుందన్నారు. జంగారెడ్డి కుటుంబం పేరు చెప్పుకొని గెలవాలని చూడటం సిగ్గుచేటని కీర్తిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వలె అబద్ధపు ప్రయారాలు దొంగమాటలు మోసపూరితమైన మాటలు నాకు రావని, కేవలం సిద్ధాంతపరంగా పని చేసుకుంటూ ఎమ్మెల్యేగా గెలవడం కోసం నాశాయశక్తుల కష్టపడుతున్నారని ప్రజలు ఈసారి నన్ను ఆదరించాలని కీర్తిరెడ్డి కోరారు. ఎమ్మెల్యే రమణారెడ్డి కుటుంబం వలె పార్టీలు మార్చే సంస్కృతి మాకు లేదని ఆమె అన్నారు. ఈసారి ఎవరి అబద్ధపు ప్రచారాలు చేసిన భూపాలపల్లి నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యేగా గెలిచి తీరుతానని అన్నారు. బిజెపి ఒక సిద్ధాంతం గల పార్టీ అని దేశంలోని ప్రజలందరి కోసం ఆలోచించే పార్టీ అని త్వరలో బిజెపి భారతదేశాన్ని అగ్రగామి దేశంగా ప్రపంచం ముందు ఉంచుతుందని నరేంద్రమోడీ లాంటి ప్రధాని మనకు లభించడం గర్వించదగిన విషయమని కీర్తిరెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు చదువు రామచంద్రా రెడ్డి, చాడ రఘునాథ రెడ్డి, బట్టు రవి, నిషీధర్ రెడ్డి, దొంగల రాజేందర్, మందల రఘునాథ్ రెడ్డి, దొంగల కుమార్, గీస సంపత్ కుమార్, కంబాల రాజయ్య, గాదం దేవేందర్, నాంపల్లి కుమార్, విప్లవ కుమార్ రెడ్డి, కంచం నరసింహమూర్తి, జాడి గట్టయ్య, దొంగల నితిన్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

**-కాటారం ఎస్ఐ ఎం.అభినవ్**



కాటారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

ఈనెల 9వరకు భూపాలపల్లి కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉందని, కావున దీనిని సద్వినియోగం చేసుకోవాలని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ శుక్రవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ..గొడవలు వద్దని..రాజీలే ముద్దని, వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, ఒకవేళ ఇంతటితో కలిసుంటాము అని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయని అన్నారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, వివాహ బంధానికి సంబంధించిన, చిన్న దొంగతనం కేసులైనా, ఇతర కేసులైనా రాజీపడదగు కేసులు మొదలగునవి నేషనల్ లోక్ అదాలత్ కాంప్రమైజ్ చేసుకొని క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం ఫిర్యాదుదారుడు, నేరస్థులు అందరూ తమయొక్క ఆధార్ కార్డ్ తీసుకుని జేఎఫ్సియం భూపాలపల్లికి రావాలని ఎస్ఐ తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని పైన పేర్కొన్న సంబంధీకులంతా పునరాలోచించుకొని రాజీమార్గాన్ని ఎంచుకొని కేసుల నుండి బయటకు వచ్చి తమ జీవితాలను ప్రశాంతంగా గడపాలని ఎస్ఐ అభినవ్ సూచించారు.

## ఫెన్షన్ లేకపోవడం దురదృష్టకరం



మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

30సంవత్సరాలు సర్వీసు చేసిన ప్రభుత్వ ఉద్యోగికి ఫెన్షన్ లేకపోవడం దురదృష్టకరమని పిఆర్టీయు మండల అధ్యక్షులు పోలు నాగరాజు అన్నారు. సెప్టెంబర్ 1న ఫెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా పిఆర్టీయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కాంట్రిబ్యూషన్ ఫెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత ఫెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత ఫెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ శుక్రవారం తాసీల్దార్ జాలి సునీతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులను నిర్వహించినట్లు తెలిపారు. ఇట్టి కాంట్రిబ్యూటరీ ఫెన్షన్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక భద్రతకు తీవ్ర నష్టం కలిగేలా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సామల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.రవీందర్, బొజ్జ సాంభయ్య, టి.శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షులు బోయిని కుమారస్వామి, మండల కార్యదర్శి గోనెల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగించువాలి

**-మహాముత్తారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

మహాముత్తారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారం పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు 5వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఇంటర్వ్యూ(ఎంపిక కార్యక్ర మము) నిర్వహించడం జరుగుతుందని మహాముత్తారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్హతలు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పిజీ, ఐటిఐ, డిప్లొమా, బిఫార్మసీ, ఎంఫార్మసీ, డిఫార్మసీ, యంబిఏ, బిటెక్ చదివి ఉండవలెనని తెలిపారు. వయస్సు 18 సంవత్సరాల నుండి 35సంవత్సరముల లోపు వారు అర్హులని తెలిపారు. కావున 5వ తేది మంగళవారం జరిగే జాబ్మేళకు గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద మొత్తంలో హాజరు కావాలని ఎంపిడిఓ ఆంజనేయులు తెలిపారు.

## నేషనల్ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి..

**-గణపురం ఎస్ఐ మచ్చ సాంభమూర్తి**

గణపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



గణపురం మండలంలోని ప్రజలు 1నుండి ఈనెల 9వ తేదీ వరకు భూపాలపల్లిలో జరిగే నేషనల్ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ఎస్ఐ సాంభమూర్తి తెలిపారు. గణపురం స్టేషన్ పరిధిలో ఏమైనా యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహిత సంబంధం, దొంగతనం, కరోనా సమయంలో నోమాస్క్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రాజీపడటం కోసం అవకాశం వచ్చిందని, ఇట్టి అవకాశాన్ని నేరస్థులు సద్వినియోగం చేసుకోవాలని, దీనికోసం నేరస్థుడు ఆధార్కార్డ్ తీసుకుని గణపురం పోలీస్స్టేషన్, భూపాలపల్లి కోర్టును సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు హాస్టల్,మెస్‌కార్డులను రెన్యువల్ చేసుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :**

కేయూలో 2023-24విద్యాసంవత్సరానికి హాస్టల్ ప్రవేశం పొందగోరు పీజీ/ ప్రొఫెషనల్ కోర్సుల రెండు, మూడు, నాలుగు, ఐదవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు వారి హాస్టల్ మెస్‌కార్డులను ఈనెల 4వ తేదీ సాయంత్రం 5గంటల లోపు రెన్యువల్ దరఖాస్తు, సంబంధిత కళాశాల రశీదు, 2022-23 సంవత్సరానికి సంబంధించిన పాత మెస్ కార్డు స్కాలర్షిప్ దరఖాస్తు, మెస్ బకాయిలు చెల్లింపు, రశీదుతో హాస్టల్ ఆఫీస్‌లో సమర్పించాలని విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులు ఆచార్య వై.వెంకయ్య, అదనపు వసతి గృహ సంచాలకురాలు డాక్టర్ సుచరితా పాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఈనెల 4న భౌతికశ్త్రాస అతిథి అధ్యాపక నియామకం

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 1 ప్రభాతవార్త :**

పింగిలి ప్రభుత్వ మహిళ(డిగ్రీ/పీజీ) కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు ఫిజిక్స్ సబ్జెక్టులో అతిథి అధ్యాపక నియామకం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఫిజిక్స్ సబ్జెక్టులో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక సెలక్షన్ ఈనెల 4 సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించబడునని, నియామకం కొరకు అర్హతలు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులలో 55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 50శాతం మార్కులతోపాటు నెట్/స్లేట్/ పీహెచ్‌డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. వీరు లభించనప్పుడు మాత్రమే పోస్టుగ్రాడ్యుయేట్స్ మార్కుల శాతం పరిగణలోనికి తీసుకోబడునని, అనుభవం, అర్హతలను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు బయెడెటాతోపాటు అర్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఈనెల 4న ఉదయం 12గంటల లోపు కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు.

# పరకాల డిపో ఆల్‌టైమ్ రికార్డు

**- స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న సిబ్బంది**



**పరకాల సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

రాఖీపౌర్ణమి పర్వదినం సందర్భంగా పరకాల ఆర్టీసి డిపో సరికొత్త రికార్డులను నమోదు చేసింది. డిపో చరిత్రలో ఆల్‌టైం రికార్డు సాధించిందని డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. శుక్రవారం ఆర్టీసి డిపో ఎదుట సిబ్బందితో కలిసి స్వీటు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం డిపో మేనేజర్ రవిచందర్ మాట్లాడుతూ ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్) 108 శాతం రికార్డు ఓఆర్ నమోదు చేసిందని, 31, 398 కిలో మీటర్లు బస్సులను తిప్పినట్లు పేర్కొన్నారు. పరకాల డిపో రాష్ట్ర స్థాయిలో ఐదవ స్థానంలో రిజీయన్ స్థాయిలో 2వ స్థానంలో నిలిచిందని తెలిపారు. రాఖీ పండుగ రోజు ఎంతో నిబద్ధతతో సిబ్బంది పనిచేశారని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి, రవి, సుధాకర్, అన్నయ్య, కొమురయ్య, శ్రీనివాస్, ఎన్ఆర్ పతి, మదు, అజీజ్, ఎస్వీనారాయణ, రాములు, కొమురయ్య, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ఆశీర్వాదానికై బయలుదేరిన చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

**ప్రభాతవార్త- హన్మకొండ:**



అతి త్వరలో వెలువడే తెలంగాణ ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రచారం చేయడానికి చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ ప్రచారరథం సిద్ధమైంది అందులో భాగంగానే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి శుక్రవారం భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తన ప్రచార రథానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ మూడోసారి వచ్చేది టిఆర్ఎస్ ప్రభుత్వమే మనమందరం కలిసికట్టుగా పనిచేసి సీఎం కేసిఆర్‌ని మూడవ సారి గెలిపించుకుందామన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఐదవ సారి కూడా విజయం మనదే అన్నారు. నాలుగు సార్లు ఇక్కడ ప్రత్యర్థులను ఓడించాం, 5వ సారి కూడా ప్రత్యర్థుల ఓటమి తప్పదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మన గెలుపు వైపు అడుగులు పడేలా చేస్తున్నాయన్నారు.

# బీసీల సింహగర్జనను విజయవంతం చేయండి



**ప్రభాతవార్త- హన్మకొండ:**

సెప్టెంబర్ 10న జరిగే బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని బీసీలను అణిచివేస్తున్న పార్టీలను రాజకీయ సమాధి చేయాలని సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ అన్నారు. శుక్రవారం హన్మకొండ కాకతీయ హరిత హోటల్లో సెప్టెంబర్ 10న హైదరాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్స్‌లో జరిగే బీసీ సింహం గర్జన యొక్క పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిన న్యాయం సబ్బండ కులాలకు రాజ్యాధికారం దక్కాలని సెప్టెంబర్ 10న హైదరనాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్‌లో బీసీల సింహగర్జన పేరుతో మూడు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి అధ్యాపకులు డా.కూరపాటి వెంకటనారాయణ, ఏదునూరి రాజమౌళి, చందా మల్లయ్య, కృష్ణమూర్తి, వల్లెపు సమ్మయ్య, చిర్ర రాజుగౌడ్, తంగళ్లపెల్లి రమేష్ పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**-సిఐ జూపల్లి వెంకటరత్నం**

**పరకాల, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పరకాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జూపల్లి వెంకటరత్నం తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న లోక్ ఆదాలత్ కార్యాలయంలో పలు రకాలైన పాత కేసులను పరిష్కరించుకునేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమము ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ రకాలైన ఘర్షణలు, వివిధ రకాలైన సంఘటనలతో కేసులు నమోదు చేసుకొని ఇంతవరకు పరిష్కారం కానీ కేసులను సైతం రాజీ చేసుకునేందుకు మంచి అవకాశం అని ఆయన ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు ప్రతీకారాలకు చోటు ఇవ్వకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకొని స్నేహభావంతో మెలగడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని శత్రువులుగా మారడం తప్ప సమస్యలు పరిష్కారం కావని ఇందుకోసం దేశవ్యాప్తంగా కేసులను రాజీపడేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్, కోర్టు కానిస్టేబుల్ చిలువేరు బాబు, సిబ్బంది పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీలోకి భారీగా చేరికలు

**-ములుగులో ఎగురబోయేది**

**కాషాయం జెండానే : తాటి కృష్ణ**

**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**



ములుగు నియోజకవర్గంలోని ఏటూరు నాగారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గండేపల్లి సత్యం సమక్షంలో 6వ వార్డ్‌లో గాడిచర్ల రాజశేఖర్, కందుకూరి మహేష్ ఎంపీటిసీగా పోటి చేసిన అభ్యర్థి ఆధ్వర్యంలో సుమారు 60మంది, వీరితో పాటు కుల పెద్దలు పెద్ది సుధాకర్, సంపత్, కృష్ణ, నాగుల నర్సయ్య, సంతుకారి నర్సయ్యలు బిజేపీ పార్టీలో చేరారు. వీరికి బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ సాధారంగా ఆహ్వానం పలికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాటి కృష్ణ మాట్లాడుతూ పల్లెల్లో, గ్రామ గ్రామాన, యువకులు, మహిళలు, మేధావులు, విద్యావంతులు బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం గౌరవ ప్రధాని నరేంద్రమోడీ పాలనను చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలోకి జాయిన్ కావడం చూస్తుంటే ప్రజల ఆశీర్వాదంతో ములుగు నియోజకవర్గం బీజేపీ జెండా రెపరెపలాడడం ఖాయమని, నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ప్రజల దీవెనలతో బీజేపీ జెండా ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లె జనార్దన్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కందాడి సంతోష్, యువ మోర్చా మండల అధ్యక్షులు వినుకొలు చక్రవర్తి, మహిళ మండల అధ్యక్షురాలు పలక గంగ, కిసాన్, మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కందాడి ఏలెందర్, ఎలుక పెల్లి శ్రీను, యువ మోర్చా మండల ప్రదాన కార్యదర్శి గద్దల ప్రణయ్, శక్తి కేంద్రం ఇంచార్జి వావిలాల జనార్ధన్, బూత్ అధ్యక్షులు చెన్న ప్రశాంత్, నిర్మల, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ జన్మదిన వేడుకలు



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

స్థానిక బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ సర్పంచ్‌గా వారు చేస్తున్న ఎనలేనివని, వారి ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం గ్రామం మరింత అభివృద్ధి చెందాలని పలువురు ఆకాక్షించారు. సర్పంచ్‌గా మునుముందు ప్రజలకు మరిన్ని సేవలందించాలని, బీఆర్ఎస్ పార్టీలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్,, సర్దార్ పాషా, కోట నర్సింహులు, మాదరి రామయ్య, కూనూరు మహేష్ గౌడ్, ఎండి. అజ్మత్ ఖాన్, పెండ్యాల ప్రభాకర్, కాళ్ల రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానం రద్దుకై నల్లబ్యాడ్జీలతో నిరసన

**నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ నర్సంపేట మండల శాఖ పిలుపు మేరకు నర్సంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈయూ నర్సంపేట అధ్యక్షులు పాత శ్యాంప్రసాద్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసే బాధ్యత రాష్ట్రానిదే. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలన్నారు. సెప్టెంబర్ 1 2004 తర్వాత నియామకం అయిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం 653, 654, 655 జీవోల ప్రకారం ఉద్యోగులు ఈ స్కాంలోకి వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిత తర్వాత 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ప్రకారం 2004 సెప్టెంబర్ 1 తరువాత నియామకం అయిన ఉద్యోగులు మన రాష్ట్రంలో సిపిఎస్ పరిధిలోకి వచ్చారు. ఇప్పటి వరకు కొత్త పెన్షన్ విధానం నుండి ఆరు రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానంలోకి వెళ్లాయి. ఉద్యోగుల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని చెప్పుకునే తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసి దక్షితన భారతదేశంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వంగా ఉండాలని కోరారు. పెన్షన్ బిక్ష కాదు అది రాజ్యాంగం కల్పించినటువంటి హక్కు. ప్రస్తుతం రాష్ట్రంలో సిపిఎస్ వచ్చిన తర్వాత రిటైర్డ్ అయిన సిపిఎస్ ఉద్యోగులకు కనీస సామాజిక పెన్షన్ కూడా రావడం లేదు. 25 నుండి 35 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు ఇటువంటి దుర్భర పరిస్థితిని ఎదుర్కోవడం చాలా బాదాకరమన్నారు. కావున రాజ్యాంగం కల్పించినటువంటి మా హక్కును మాకు కల్పిస్తూ పాత పెన్షన్ పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మల్లయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



### నల్లబెల్లిలో..

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కరీంకు తెలంగాణ పిఆర్‌టియు రాష్ట్ర శాఖ ఆదేశానుసారం సిపిఎస్ రద్దు చేయాలని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మమేందర్, ఉడుత రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెనుశాపంగా మారిన సిపిఎస్ ఇటీవల హిమాచల్‌ప్రదేశ్, జార్కండ్, పంజాబ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో రద్దు చేయడం జరిగిందని అదేవిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసిఆర్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు పరిచి ఉద్యోగ ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించి ఉద్యోగుల పక్షపాతిగా వ్యవహరించాలని వారు కోరారు. భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి, ఏ.రామచంద్రు, తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల సుభాష్, జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు పీరాల మల్లయ్య, కార్యవర్గ సభ్యులు నర్సయ్య, స్థానిక ప్రధానోపాధ్యాయుడు ఏ.రామస్వామి, ఉపాధ్యాయులు భద్రీనాద్, రాంబాబు, బుచ్చన్న, సిఆర్‌పిలు వెంకటయ్య, రవి, బిక్షపతి పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో..

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఉపాధ్యాయ ఉద్యోగులు శుక్రవారం తహసీల్దార్ ఫణికుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ మేరకు పిఆర్‌టియు రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారంతా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ మేరకు పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుజరి సురేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండేటి మహేందర్, ఇంద్రసేనారెడ్డి, రవి, రజిని, కిషోర్, కిరణ్, అనిల్‌చౌదరి, భద్రు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరి పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మజీద్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం నిధులు మంజూరి చేయడం పట్ల మైనార్టీలు శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు పాతముగ్ధుంపురంలోని మజీద్ మరమ్మత్తులు, అభివృద్ధికి ప్రభుత్వం రూపాయలు 15లక్షలు మంజూరి చేసింది. ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ బషీర్ ఆధ్వర్యంలో నర్సంపేట క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యేతో సంతోషాన్ని పంచుకున్నారు. మజీద్ అభివృద్ధికి నిధులు మంజూరి చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి సాంబయ్య, మజీద్ గురువు అజీజ్ హంసారి, కమిటీ అధ్యక్షులు పాషా, ఉపాధ్యక్షులు పటాన్‌వలీ, నాంపల్లి మల్లయ్య, సుభాన్, అంకూస్, బషీర్ తదితరులు ఉన్నారు.

## నర్సంపేట సబ్ రిజిస్ట్రార్‌గా రామకిశోర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



**నర్సంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

నర్సంపేట సబ్ రిజిస్ట్రార్‌గా రామకిశోర్‌రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సబ్ రిజిస్ట్రార్ కార్తిక్ వరంగల్ ఫోర్ట్‌కు బదిలీపై వెళ్లారు. నూతన సబ్ రిజిస్ట్రార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రామకృషోర్‌రెడ్డిని డాక్యుమెంట్ రైటర్స్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇచార్జి సబ్ రిజిస్ట్రార్ ముత్యాల వేణు, సిబ్బంది సాయిరాఒనాయక్, విజయ, డాక్యుమెంట్ రైటర్ల గౌరవ అద్యక్షులు పుట్టపాక కుమారస్వామి, అధ్యక్షులు చాందవ తిరుపతినాయక్, ఉపాధ్యక్షులు ఆరెల్లి వేణు, కార్యదర్శి రుద్ర, రాజేష్, సబ్యులు ఆంగోతు వీరన్న, భూక్య శ్రీను, చిన్నపెల్లి నరసింహం, దండెం రాజు, బేతం అఖిల్, చెట్టబోయి రఘు, జూలూరు శివప్రసాద్, అజ్మీర రాజ్‌కుమార్, రాహుల్, ప్రభాకర్, ప్రవీణ్, మోహన్‌సింగ్, సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్ది నాయకత్వంలోనే కొనసాగుతాం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నాయకత్వంలోనే కొనసాగుతామని లెంకాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా పార్టీ మారిన నాయకులు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతగా అనేక సంక్షేమ పథకాలను చేపట్టడంతో పాటు ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నాడని దీనిని గమణించి బిఆర్ఎస్ పార్టీలోనే ప్రజలకు సమన్యాయం జరుగుతుందని వారు చేరుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కన్వీనర్ ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ లెంకాలపల్లి గ్రామానికి ఎమ్మెల్యే పెద్ది పదవి చేపట్టిన నాటి నుండి అనేక సీసీ రోడ్లు, బీటీ రోడ్లు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత దక్కిందని ఇది గమణించిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు, పెద్ది నాయకత్వాన్ని భలపరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు సొప్పరి రాజు, భూమ నవీన్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సర్పంచ్ మేకల లక్ష్మి సాంబయ్య, ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు అవోక్, కార్యదర్శి రాజు, మాజీ సర్పంచ్ పప్పు శంకర్, గన్నెబోయిన చేరాలు, తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల సాంబారావు, నాయకులు కస్తూరి రవి, ఎద్దు రాజయ్య, పప్పు రవి, కోమాండ్ల సుధాకర్, చొప్పరి రాజు, రమేష్, నవీన్, పాల్గొన్నారు.

## ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంలో డ్రైవర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు పాషం మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. అతివేగం ప్రాణాంతకమన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు కనుకుల వేణు, రాజు, టేకుల స్వామి, మంచాల రఘు, రమేష్, నన్నెబోయిన అనిల్‌కుమార్, అజ్మీర ప్రశాంత్, స్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నాణ్యత లోపంతో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి: రేవూరి

**-250 పడకల ఆసుపత్రి నిర్మాణంపై మంత్రికి కిషన్‌రెడ్డికి లేఖ**



**నరంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

నాణ్యత పాటించకుండా నిర్మిస్తున్న 250 పడకల ఆసుపత్రి నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కేంద్రానికి విన్నవించుకున్నారు. నర్సంపేట పట్టణంలో పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మిస్తున్న 250 పడకల జిల్లా ఆసుపత్రి భవన నిర్మాణం వివాదస్పదంగా మారింది. నిర్దేశిత శాస్త్రీయ ప్రమాణాలు పాటించకుండా ఇంజనీరింగ్ లోపాలతో కూడిన ఆసుపత్రి భవన నిర్మాణంపై బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రం ఇచ్చిన రూ.66 కోట్ల నిధుల దుర్వినియోగంపై ఆవేదన చింది కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి స్వయంగా హైదరాబాద్ పార్టీ ఆఫీసులో కలిసి సమగ్ర లేఖను సమర్పించారు. స్పందించిన మంత్రి విషయాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మున్సుఖన మాండవీయకి లేఖ రూపంలో విన్నవించారు. పిల్లర్లు భీముల నిర్మాణంలో సాంకేతికపరమైన అంశాలను గాలికొదిలేసి చేపట్టిన నిర్మాణంపై వివరించారు. నిర్మాణ పనుల్లో జరిగిన అవినీతిపై కేంద్ర బిజిలెన్స్ కమిటీతో సత్వరమే తగు విచారణ చేయించి ప్రజలకు లాభం చేకూరేలా చూడాలని అభ్యర్థించారు. ఆసుపత్రి భవన నిర్మాణంలో జరిగిన అవకతవకలపై దృష్టి సారించి నిధుల దుర్వినియోగానికి పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు చేపట్టాలని కోరారు. లేఖతో పాటు తాను ఆసుపత్రిని సందర్శించి తెలుసుకున్న విషయాలను ఫోటోలు, ఆధారాలతో సహా జత చేసి ఇచ్చారు. తన లేఖకు స్పందించి ఆసుపత్రి నిర్మాణ అక్రమాలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి రేవూరి కృతజ్ఞతలు తెలిపారు.

## దళితబంధుతో దళితులను మోసం చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది

**-బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి డా.గుండాల**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

దళితబంధు పథకాన్ని ఎరగా వేస్తూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మరోసారి దళిత వర్గాలను మోసం చేస్తున్నాడని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డా.గుండాల మదన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో హుజురాబాద్ ఎన్నికల్లో దళితబంధు పథకాన్ని అమలు చేసి ఎన్నికల్లో లబ్ధిపొందాలన్నారు. అలాంటిది ప్రస్తుతం నర్సంపేట నియోజకవర్గంలో అమలు చేయక ఇలా ఒక యూనిట్ ఐదుగురికి పంచడం అంటూ నిబంధనలకు విరుద్ధ మన్నారు. అర్హులైన పేద కుటుంబం ఆర్థికంగా ఎదగాలని పథకాన్ని ప్రవేశపెడితే అలాంటి పథకాన్ని నీరుగారుస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా గతంలో ఉన్నటువంటి కార్పొరేట్ సంస్థలు కనుమరుగు అవుతున్నాయన్నారు. ఏమాత్రం బడుగు బలహీణ హరిజన, గిరిజన మైనార్టీ వర్గాల పట్ల చిత్తశుద్ధి ఉంటే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు. అలాంటిది ఎమ్మెల్యే పెద్ది పూర్తి విరుద్ధంగా వ్యవమరిస్తున్నారన్నారు. ఇలాంటి మోసపూరిత దగాకోరు విధానాలను ఎండగట్టాలన్నారు. అంతేగాక రాష్ట్రంలో 136 బీసీ కులాలు ఉంటే కేవలం 15 కులాలకు పథకాలు అందించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, బుర్రి సాగర్, చెన్నారావుపేట నెక్కొండ మండలాల బాధ్యులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్‌లో పరామర్శించిన మంత్రి సత్యవతి రాథోడ్

## పరామర్శించిన పలువురు ములుగు బిఆర్‌ఎస్ నాయకులు

**ములుగు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ప్రధానోపాధ్యాయులు పోరిక మోహన్ లాల్‌ల మాతృమూర్తి మంగమ్మ జిల్లా కేంద్రంలోని స్వగృహంలో శుక్రవారం మృతిచెందారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న పలువురు బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతి నిధులు అక్కడికి చేరుకొని మంగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పరామర్శించిన ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, మల్లంపల్లి గ్రామ సర్పంచ్ చందా కుమార స్వామి, మహ్మద్ గౌస్ పల్లె గ్రామానికి చెందిన పాలెపు శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ చందా చక్రపాణి, జాకారం సర్పంచ్ దాసరి రమేష్, బిఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నాయకులు బొచ్చు సమ్మయ్య, నాయకులు దామోదర్, నరహరి, సాంబయ్య తదితరులు ఉన్నారు. కాగా గోవింద్ నాయక్ తల్లి మృతి చెందిన వార్త తెలుసుకొని మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఫోన్‌లో గోవింద్ నాయక్‌ను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# బిజెపి ఆధ్వర్యంలో నా భూమి నా దేశం కార్యక్రమం

## గొప్ప సంస్కృతి, సాంప్రదాయం కల్గిన దేశం
## బిజెపి మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి



**వెంకటాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆజాద్ అమృత్ మహోత్సవం ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతదేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి దేశంలోని ప్రతి గ్రామం నుండి మట్టి సేకరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు మండలంలోని నల్లగుంట కృష్ణాలయం, లక్ష్మీదేవిపేట ఆంజనేయ స్వామి ఆలయం, లక్ష్మీపురంలోని భూలక్ష్మీ వద్ద నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భూక్య జవహర్ లాల్ మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిల ఆదేశాల మేరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశంలోని 6 లక్షల 50 వేల గ్రామాలకు పైగా ప్రతి గ్రామం నుండి మట్టి సేకరించి పంపించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో ఉన్న మట్టి ఒక దగ్గర సేకరించి కలశం లాగా ఏర్పాటు చేసి ప్రతి కలశం నుండి ఒక మొక్క నాటడం దీని ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల విజయ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు మండల వెంకట రమణారెడ్డి, నాయకులు వైద్యుల తిరుపతి రెడ్డి, కారుపోతుల దేవేందర్, పచ్చిమట్ల తిరుపతి, మేకల రమేష్, మాజీ ఎంపీటీసీ గాజా దేవేందర్, బ్రహ్మాచారి, కవ్వాల శ్రీనివాస్, పందికుంట రవి, అజ్మీర రూప్‌సింగ్, అజ్మీర సోనాసింగ్, భూక్య కృపాన్వేష్, తంగళ్లపల్లి శ్రీధర్, ప్రదీప్, రాజేందర్, నూనె రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

## జాక్టో జిల్లా చైర్మన్ మధుసూదన్

**ములుగు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ జాక్టో ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాక్టో చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ పొందే హక్కు రాజ్యాంగం కల్పించిందని, సిపిఎస్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీ వేసి, ఐఆర్ ప్రకటించాలని, పండిట్, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని తెలిపారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు త్వరగా చేపట్టాలని, టీచర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎస్టీయు జిల్లా కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, ఎస్ఎల్‌టిఏ జిల్లా అధ్యక్షుడు కొండ్ల కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి హమీద్, ఎస్టీయు ములుగు, గోవిందరావుపేట అధ్యక్షులు అజ్మీర దశరత్, జన్ను శ్యామ్సన్, ఏటూరునాగారం మండల కార్యదర్శి కోడూరి సమ్మయ్య మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల సభ్యులు రాజు, నరసింహ చారి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిపిఎస్ విద్రోహ దినం



**ములుగు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 1న సిపిఎస్ విద్రోహ దినం పురస్కరించుకొని మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ భవన్ ఆవరణలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసి కన్వీనర్ మడుగూరి నాగేశ్వర్ రావు, టిఈఏ ములుగు జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, ప్రధాన కార్యదర్శి పి. ప్రశాంత రావు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు అన్నవరం రవికాంత్, టిఈఏ జిల్లా కోశాధికారి కలాలి మొగిలి, ఉమెన్ చైర్ పర్సన్ టిఎస్‌టియు జనరల్ సెక్రటరీ, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, టి. సుభాష్, జిల్లా జనరల్ సెక్రటరీ కె. సూరయ్య, ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. కిర్మాణి, వినాయక్, సుష్మిత, గుణ, తేజస్విని, లావణ్య, బీరెల్లి సమ్మయ్య, లక్ష్మణ్, రమేష్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌టిడబ్ల్యూటియు ఉపాధ్యాయులకు వెంటనే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రాములు

**ములుగు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** టిఎస్‌టిడబ్ల్యూటియు రాష్ట్ర శాఖ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని సిటిడబ్ల్యూ హైదరాబాద్ వారికి, జాయింట్ డైరెక్టర్ లకు శుక్రవారం మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు స్పందించి ప్రభుతా ్వనికి ప్రతిపాదనలు పంపుతున్నామని, త్వరలోనే షెడ్యూల్ విడుదల చేసి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రాములు, వర్కింగ్ ప్రసిడెంట్ వేదాద్రి, అసోసియేట్ ప్రసిడెంట్ బయ్యన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవల్ బాబు, లింగస్వామి, మల్లేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# సిఎంఆర్‌తో పేదలకు ఆసరా

## ప్రతిపక్ష నాయకులవి కల్లబొల్లి మాటలు
## బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రమణారెడ్డి



**వెంకటాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని వెంకటాపూర్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. మండలం లోని బూర్గుపేట గ్రామ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో దుగ్యాల రాజు ఇంటికి వచ్చి జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి చొరవతో మంజూరైన సీఎం సహాయ నిధి రూ. 40 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయ నిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరాదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కందారపు మధూకర్, స్థానిక ఉపసర ్పంచ్ గొర్రె దిలీప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మడి సాంబయ్య, నాయకులు కిరణ్, రాజు, బిక్షపతి, రాఘవేందర్, విష్ణు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్‌ఆర్‌టిపి నాయకుడికి పితృవియోగం

## పరామర్శించిన మెట్టు సురేష్



**వెంకటాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** వైఎస్సార్‌టిపి మైదాన ప్రాంత జిల్లా అధ్యక్షులు బానోతు రాజేందర్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్‌ఆర్‌టిపి షర్మిలక్క ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మెట్టు సురేష్, నాయకులు ఖాదర్ పాషా, బిక్షపతి, అమరెందర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, ప్రతాప్, అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్టీయు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం

## సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి
## పీఆర్టీయు మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం



**వెంకటాపూర్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను వెంటనే రద్దు చేయాలని పీఆర్టీయుటిఎస్ వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్షులు కోకిల శ్రీరంగం అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన సిపిఎస్ విద్రోహ దినం పురస్కరించుకొని మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. అనంతరం సాయంత్రం వెంకటాపూర్ తహసీల్దార్‌కు పలు డిమాండ్‌లతో కూడిన మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఉద్యోగి 30 నుండి 35 సంవత్సరాలు తన సర్వీసు కాలమంతా ప్రభుత్వ శాఖలో పనిచేసి రిటైర్ అయిన తరువాత పెన్షన్ పొందలేకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి అడిచర్ల రాజయ్య, రాష్ట్ర బాధ్యులు ఒడెల వేణుగోపాల్, జిల్లా బాధ్యులు ఆదిమూల వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు బండి ప్రవీణ్, సీనియర్ సభ్యులు వెంకట శ్రీనివాస్, దోరం రజిత, శ్రీధర్ రెడ్డి, పోలు లావణ్య, పూర్ణిమ, కృష్ణం రాజు పాల్గొన్నారు.

## గడప గడపకి సంక్షేమ పథకాలు గడప ముందు అభివృద్ధి కార్యక్రమాలు : దాస్యం వినయ్‌భాస్కర్




**ప్రభాతవార్త- హన్మకొండ:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో గడప గడపకి సంక్షేమ పతకాలు గడప ముందు అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11, 29వ డివిజన్లలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 శాసన సభ్యుడిగా గెలిపించిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని, టికెట్ ఇచ్చింది కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల ఆశయాలకు అనుకూలంగా పనిచేశానన్నారు. 2009 కంటే ముందు కార్పొరేటర్‌గా ఉన్నప్పుడు నా డివిజన్‌కు 50000 నిధులు తీసుకురానటువంటి పరిస్థితి అని, 2009లో కూడా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఐదు లక్షలు కూడా తీసుకురానటువంటి పరిస్థితి అని తెలంగాణ వచ్చిన తర్వాత ఒక్కొక్క డివిజన్‌కు 50 కోట్ల నిధులతో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి అనేది నిరంతరం జరిగే ప్రక్రియని కొత్త కొత్త కాలనీలు, కొత్త కొత్త సమస్యలు ఉంటాయని అన్నిటిని అదిగమించి పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కష్టకాలంలో, ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండేది బిఆర్ఎస్ శ్రేణులు, గులాభి కార్యకర్తలని అన్నారు. 50 ఏళ్ల క్రితం ఈ నియోజకవర్గంలో పేద వారందరికి ప్రభుత్వ స్థలాలు, శిఖం భూములు, చెరువు శిఖాలు, దేవాలయాల భూములలో కమ్యూనిస్టులు గుడిసెలు వేయించే వాళ్లని ప్రస్తుతం ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆత్మగౌరవంతో ఆ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మేము ఎవరిని కూడా విస్మరించలేదని భద్రకాళి చెరువుకు మత్తడి పడితే అక్కడ ఉన్నటువంటి ప్రజలకు తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా ఇచ్చి భయభ్రాంతులకు గురి చేసినటువంటి సోషల్ మీడియా నాయకులకు తీవ్రంగా హెచ్చరించారు. కేంద్రం నుండి పైసా తీసుకురానటువంటి వారు ఒక్కడ అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారని నా సహనాన్ని పరీక్షించవద్దని అన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇలాంటి సోషల్ మీడియా పేపర్ టైగర్స్, ఎటుపోయారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి 46వేల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉన్నానన్నారు. ఇప్పుడు జాడా పత్తా లేని ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సమయం దగ్గరికి వచ్చే వరకు ప్రజల్లో ఆగం చేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా కూడా మూడోసారి ముఖ్యమంత్రి కేసిఆర్ అని రాభోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. నియోజకవర్గంలో 11, 29వ డివిజనల్లోని 61 కోట్ల 48లక్షల పనులు జరిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు సైతం పురపాలక శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు 250 కోట్ల అభివృద్ధి నిధులు పట్టణాన్ని ఆదుకున్నాడని అన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులపు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రుణవిముక్తి కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, మేయర్ గుండు సుధారాణి, జీడబ్ల్యూఎంసి కమీషనర్ రిజ్వాన్‌బాషాషేక్, కూడా చైర్మన్ సంగంరెడ్డి సుదర్‌రాజ్‌యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రియాదవరెడ్డి, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**
స్థానిక ఐకేపీ కార్యాలయం ప్రాంగణంలో మహిళా సంఘం సహాయకులు (వీవోఏ) ల ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని మహిళా సంఘం సహాయకులకు మానవీయ దృక్పదంతో వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో వీవోఏల వేతనాలు రూ. 8 వేలకు పెరిగాయన్నారు. గత ప్రభుత్వాలు ఎవరూ కూడా వీవోఏలను పట్టించుకోలేదని, వేతనాల పెంపుతో వీవోఏలకు లబ్ధి చేకూరుతుందని ఆకాక్షించారు. వేతనాల పెంపుతో వీవోఏలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్‌ను మరో సారి అందరూ ఆశీర్వదించి మూడవ సారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలందరూ బంగారు తెలంగాణ సహకారంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏల అధ్యక్షురాలు కూనూరు స్రవంతి, ఎండి. హసీనా, పద్మజయ,రాణి, లత,అరుణ, డీపీఎం గోవింద్ చౌహన్, ఏపీఎం పాషా, సీసీలు స రోజిని, నాగమణి, విజయ, నర్సింగరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేష్ గౌడ్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, కోట నర్సింహులు, తాడూరి రఘు, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, గండేపల్లి నర్సయ్య, కాళ్ల రామకృష్ణ, మెరుగు వెంకటేశ్వర్లు, గోస్కుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాడివేడిగా సర్వసభ్య సమావేశం

### అధికారుల గౌర్వాజరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్వసభ్యులు, సర్పంచ్‌లు
### అధికారులకు నోటీసులు అందజేస్తామన్న ఎంపిపి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**
నల్లబెల్లి మండల సర్వ సభ్య సమావేశం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన వాడివేడిగా కొనసాగింది. ఎక్కువ శాతం వివిధ శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సర్వ సభ్యులు, సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఎజెండా వారిగా ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదిక వినిపించగా సర్వ సభ్యులు, సర్పంచ్‌లు, గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యను సభదృష్టికి తీసుకెళ్లి దాని పరిష్కారం కోసం ముందుకు సాగేందుకు ప్రయత్నిద్దామంటే సంబంధిత అధికారులు సభలో లేకపోవడంపై ప్రజలకు అధికారుల జవాబుదారితనం ఎక్కడ ఉంటుందని వారి సూటి ప్రశ్న వేశారు. దీనిపై స్పందించిన ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ గైర్హాజరైన వివిధ శాఖల అధికారులపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడంతో పాటు నోటీసులు అందజేస్తామని పేర్కొనడంతో సర్వ సభ్యులు, సర్పంచ్‌లు శాంతించారు. మిషన్‌భగీరథ పనులకు సంబంధించిన పైపులను కొంత మంది కాంట్రాక్టర్లు అమ్ముకుంటున్నారని దీంతో కొన్ని చోట్ల మిషన్‌భగీరథ నీల్లు సరిగ్గా రాకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిర్వీర్యం అయిపోయిందని సర్వ సభ్యులు పేర్కొనడంతో సంబంధిత శాఖ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళుతామని ఎంపిపి పేర్కొన్నారు. మరోపక్క అంగన్‌వాడి కేంద్రాలలో గుడ్లు, పాలు, కొంత మంది అంగన్వాడీ ఉపాధ్యాయులు మార్కెట్లోకి తీసుకెళ్లి అమ్ముకుంటున్నారని సభ్యులు పేర్కొనడంతో సంబంధిత ఐడిడిఎస్ శాఖ అధికారి దృష్టికి సర్వ సభ్యులు తీసుకెళ్లడంతో అధికారి మాట్లాడుతూ తమకు ఈ సమస్య దృష్టికి రాలేదని వెంటనే ఇలాంటి వాటికి పాల్పడిన అంగన్వాడీ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. మరో పక్క జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారి చేయడంతో దీని కోసం మండలంలోని నాగరాజుపల్లి సర్పంచ్ గోనె శ్రీదేవి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన సొంత డబ్బులతో సుమారు 60 ఇంకుడు గుంతలు తవ్వించారు. దీనికి సంబందించిన డబ్బులను లబ్ధిదారుల అకౌంట్లోకి ఉపాధిహామి సిబ్బంది పంపించడంతో గత రెండు సంవత్సరాలుగా చెప్పులు అరిగేలా కార్యాలయం తిరుగుతున్నా తన ఖాతాలోకి సుమారు మూడు లక్షల రూపాయలు ఇప్పటి వరకు జమ చేయడం లేదని సర్పంచ్ గోనె శ్రీదేవి, ఆవేదన వ్యక్తం చేశారు. గత సర్వ సభ్య సమావేశంలో ఈ సమస్యను సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఫలితం లేకపోయిందని ఆమె వాపోయారు. దీనిపై ఉన్నతాధికారులకు తెలియజేయడంతో పాటు సమస్యను పరిష్కరిస్తామని ఏపివో వెంకటనారాయణ పేర్కొన్నారు. మొత్తంగా అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్వ సభ్యులు, సర్పంచ్‌లతో వాడివేడిగా నల్లబెల్లి సర్వసభ్య సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో తహసీల్దార్ బి.రాజేష్, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భూపాలపల్లి డిపో రెండవ స్థానం

### అత్యధికంగా 65.64ఈపికే సాధించిన ఘనత
### 39వేల కిలోమీటర్లు నడిపి 25.61లక్షల ఆదాయం
### వెల్లడించిన డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ
### సంబరాలు నిర్వహించిన ఆర్టీసీ భూపాలపలిలన డిపో ఉద్యోగులు



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
రాఖీ పండుగ సందర్భంగా భూపాలపల్లి ఆర్టీసీ డిపో సిబ్బంది 39వేల కిలోమీటర్లు బస్సులను నడిపి 25.61లక్షల ఆదాయాన్ని సంపాదించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ జి.లక్ష్మీనారాయణ శుక్రవారం తెలిపారు. ప్రయాణీకులను సురక్షితంగా వారి యొక్క గమ్య స్థానానికి చేరవేయడమే కాకుండా రాష్ట్రంలో అత్యధికంగా 65.64ఈపికే సాధించి రెండవ స్థానంలో నిలిచి ఎండి సజ్జానర్ ప్రశంసలను అందుకున్నారు. ఈసందర్భంగా డిపో సిబ్బంది ఎండి ఆదేశాల మేరకు డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ మిఠాయిలు పంచుతూ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏజెన్సీ ప్రజలకు సేవలందించే భాగ్యం కల్పించాలి

### వచ్చే ఎన్నికల్లో ప్రజాసేవలను ఆదుకుని పనిచేస్తా
### జిల్లా న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు మడే పూర్ణిమ్మ భిక్షపతి



**మేడారం ప్రభాతవార్త :**
ఏజెన్సీలోని అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసే భాగ్యం అందాలని జిల్లా న్యాయ సేవా సంఘం జిల్లా అధ్యక్షురాలు మడే పూర్ణిమ భిక్షపతి అన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించి మేడారాన్ని సందర్శించారు. సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకుని పూజలు చేశారు. పూజారులు దేవత ప్రసాదాన్ని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రజలు అభివృద్ధిలో వెనుకబడి పోయారని తెలిపారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం అన్ని విధాలుగా వెనుక బడి పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుస్తేనే ప్రజాభివృద్ధి సాధించడం అవుతుందన్నారు. మండలంలోని గంగారం, గ్రామసర్పంచ్‌గా భూపతిపురం గ్రామస్తులు తన తండ్రి ఎట్టి వెంకటనర్సయ్య చాలాకాలంగా గంగారం సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ నుండి ప్రజలకు ఉత్తమ సేవలను అందించి ప్రశంసలు పొందారన్నారు. ప్రజలు అభిమానంతో అతనిని సర్పంచ్‌గా సేవలు చేయాలని కోరుకున్నారని అన్నారు. దివంగత నేత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రాష్ట్రంలో మరిచెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో సర్పంచ్‌గా ఎట్టి వెంకటనర్సయ్య ఏకదాటిగా ప్రజలకు సేవలందించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పేరు, కీర్తి పొందారన్నారు. ఆయన తరువాత తన కూతురిగా జిల్లా న్యాయ సేవా సంఘం, జిల్లా అధ్యక్షురాలుగా ఏడాది కాలంగా పనిచేస్తూ సేవ చేస్తున్నట్లు తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో ములుగు నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను బరిలో నిలిచినట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు తనకు బాసటగా నిలిచి గెలిపించాలన్నారు. అందుకోసం సమ్మక్క సారలమ్మ దీవెనలు పొందుటకు మొక్కలు సమర్పించామని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దబోయిన సురేందర్, సర్వాపురం గ్రామస్తులు, ములుగు గ్రామస్తులు, భూపాలపల్లి గ్రామస్తులు, మహిళా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిర్యాదు దారుడు ముద్దాయి రాజీ కుదుర్చుకోండి

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## వివాదాలను వీడి రాజీ కుదుర్చుకుంటే అందరికి మంచిది

## వేలేరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.హరిత



**వేలేరు, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెప్టెంబర్ 2నుండి 9వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని వేలేరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.హరిత అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వివేదాలు అనేవి పెంచుకుంటే జీవిత కాలం కొనసాగు తాయని వాటిని సరైన సమాధానం రాజీ కుదుర్చు కోవడమేనని అన్నారు. వేలేరే మండల పరిధిలోని ప్రజలు మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం జాతీయ లోక్ ఆదాలాత్ కలిపిస్తుందని అన్నారు. కక్షిదారులు తమ కేసులను సెప్టెంబర్ 2నుండి 9సాయంకాలం 5గంటల వరకు రాజీ కుదుర్చుకునేలా ప్రీ లోక్ అదాలత్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రీ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరువక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు మంచి అవకాశం అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. మరింత సమాచారం కొరకు వేలేరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జి.జ్ఞానేశ్వర్ 9440776873కి సంప్రదించాలని కోరారు.

# గొడవలు వద్దు రాజీలు ముద్దు

## నేషనల్ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

## ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్



**వరంగల్ క్రైం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెప్టెంబర్ 2నుండి 9వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చుస్తూ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు మీ పై కానీ, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం జాతీయ లోక్ ఆదాలాత్ కలిపిస్తుందని అన్నారు. కక్షిదారులు తమ కేసులను సెప్టెంబర్ 2నుండి 9సాయంకాలం 5గంటల వరకు రాజీ కుదుర్చుకునేలా ప్రీ లోక్ అదాలత్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రీ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇతర రాజీపడదగు కేసులను ఇరువక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు మంచి అవకాశం అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని సూచించారు.

# నామట్టి నా ఇల్లు నాదేశం ఘర్వంగా చెప్పాలి

## ప్రతీ గడప నుండి పవిత్ర మట్టిని దేశ రాజధానికి చేరవేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** భారత దేశ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆజాదీకా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నామట్టి నాదేశంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు నియోజకవర్గం కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన కుటుంబం సమేతంగా తన ఇంటినుండి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణానికి పంపారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ భారతదేశం లోని ప్రతీ పౌరుడు నామట్టి నా ఇల్లు నాదేశం అని ఘర్వంగా ఫీల్ అవ్వాలని అన్నారు. ప్రతీ ఇంటినుండి పవిత్ర మట్టిని సేకరించి పంపించాల్సిన బాధ్యత స్వీకరించాలని దేశం పై ప్రేమను చూపాలని అన్నారు. నామట్టి నా ఇల్లు నాదేశం కార్యక్రమానికి దేశంలోని ప్రతీ ఇక్కరూ పార్టీలకు మతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రోత్స హిస్తుంటే తెలంగాణలో మాత్రం కెసిఆర్ నీరు కారుస్తు దేశ కోసం ప్రాణాలను అర్పించిన అమరులను అవమాన పరుస్తున్నారని అన్నారు. పార్టీలు వేరైనా మతాలు వేరైనా మనది ఒకే దేశం అన్నది సాటి చెప్పాల్సిన అవసరం ఉన్నదని దేశ ఐక్యత ఐక్యత చూరపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఆజాద్కి అమృత్ మహోత్సవం ముగింపు

## రాష్ట్రంలో ఆధరణ లేకపోవడం భాదాకరం: జెఎస్ఆర్



**భీమదేవరపల్లి సెప్టెంబర్01 ప్రభాతవార్త:** ఆజాద్కి అమృత్ మహోత్సవం ముగింపు ఉత్సవ కార్యక్రమం బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొని కొత్తకొండ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆజాదీకా అమృతోత్సవ్ నామట్టి నాదేశంలో కార్యక్రమంలో భాగంగా ప్రతీ గ్రామం మండంలోని ప్రతి గడప నుండి పవిత్రమైన మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటికి నిర్మాణానికి పంపాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రోత్సహిస్తుంటే తెలంగాణలో మాత్రం కెసిఆర్ నీరు కారుస్తు దేశ కోసం ప్రాణాలను అర్పించిన అమరులను అవమాన పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్, గోదాల సంపత్, ఊసకోయిల ప్రకాశ్, అంబీర్ కవిత, అశోక్ రావు, ఉప్పుల కుమార్, సామి దిలీప్, భిక్షపతి, కరుణాకర్, వెంకటయ్య, పాపారావు, సందం, అనిల్, మహేశ్, మాధవి, సంపత్, రావేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ ద్వారా ఫోన్ కనిపెట్టి

# అప్పగించిన పసర ఎస్ఐ ఎస్.కె మస్తాన్

**గోవిందరావుపేట ప్రభాతవార్త:** సిఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్ కనిపెట్టి అప్పగించిన స్థానిక ఎస్సై ఎస్.కె. మస్తాన్, బాధితునికి అందించారు. మండలంలోని పసర గ్రామానికి చెందినటువంటి లక్ష్మీనారాయణ అనే వ్యక్తి ఒక నెల క్రితం తన మోబైల్ పోయిందని, పసర పోలీస్ నందు దరఖాస్తు ఇవ్వడం జరిగింది. పసర పోలీస్ స్టేషన్ని సంప్రదించగా సిఈఐఆర్ యాప్ ద్వారా తను పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ కనిపెట్టి తిరిగి బాధితునికి, ఎస్సై ఎస్.కె. మస్తాన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్ పోయిన వెంటనే పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే ఈ యాప్ ద్వారా అప్లోడ్ చేసి వారి సెల్ ఫోన్ను గుర్తించి ఇవ్వడం జరుగుతుందన్నారు.

వరంగల్ వార్త

# బీజేపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి, బీజేపి నాయకులు డా.పి కాళీప్రసాద్



**నడికూడ, ప్రభాతవార్త:** నడికూడ మండలంలో బీజేపి ఆధ్వర్యంలో బీజేపి నాయకులు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని రాయపర్తి, పులిగిల్ల గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బీజేపి నాయకులు డా.పి కాళీప్రసాద్, బీజేపి నాయకులు పాల్గొని గ్రామాలలోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిదులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ ప్రజలకు వంచన చేయడంలో కేసీఆర్లాంటి వాడు భారతదేశంలో లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో భలిదానం అయ్యారని వారి సానుభూతితో గద్దెనెక్కిన కేసీఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్ళీ పథకాల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందాలు పెట్టుకొని ఏది గెలిచినా కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు పన్నాగాలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇక ఆట మొదలైందని కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్ళీ నమ్మరని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఓడిస్తారని ఎవరెన్ని పన్నాగాలు పన్నినా తెలంగాణలో రాబోయేది బీజేపి ప్రభుత్వమన్నారు. పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓడించి బీజేపి జెండా ఎగురవేస్తామని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శి గోనెల కొటేశ్వర్, దండు సురేష్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధానకార్యదర్శి రవిందర్యాదవ్ మరియు బీజేపి నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విదానాన్ని రద్దు చేయాలని

# ఉపాధ్యాయుల నిరసన

**నడికూడ, ప్రభాతవార్త:** పి.ఆర్.టి.యు నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని శుక్రవారం ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలను ధరించి పెన్షన్ విద్రోహ దినంగా విదులకు హజరయ్యారు. మధ్యాహ్న భోజన సమయంలో ప్లే కార్డులు పట్టుకొని తమ నిరసన తెలిపారు. అనంతరం నడికూడ మండల తహశీల్దార్కు మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి అప్పు సుదర్శన్, మండల శాఖ అసోషియేషన్ అధ్యక్షుడు మామునూరు రాజన్న, ఉపాధ్యాయులు నాగుల జగదీష్, మానూరి కోటేశ్వర్, పోలంపల్లి విజేందర్, రూపావత్ ఝాన్సీ, కొర్ర కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు

*పాలకుర్తి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సిరిపాటి ఎల్లస్వామి, సిరిపాటి మహేష్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్, పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. మంత్రి దయాకర్‌రావు నాయకత్వంలో తమ గ్రామ అభివృద్ధికి తాము పాటుపడుతామని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన రీతిలో సముచిత స్థానం ఉంటుదని, వారంతా గ్రామాభివృద్ధికి పాటుపడాలని, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని సూచించారు.

## నేటినుంచి వల్మిడికి ప్రత్యేక బస్సుల ఏర్పాటు

*జనగామ టౌన్, సెప్టెంబరు1 ప్రభాతవార్త :*

ఈనెల 2,3, 4తేదీలలో వల్మిడి గ్రామానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు జనగామ టీఎస్ఆర్‌టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలో ఈనెల 4వ తేదీన శ్రీ సీతారాములవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరగనున్న సందర్భంగా ప్రజల సౌకర్యార్థం కోసం ఈనెల 2, 3, 4వ తేదీలలో పాలకుర్తి నుంచి వల్మిడికి, కొడకండ్ల గ్రామం నుంచి వల్మిడి, అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి వల్మిడి గ్రామానికి టీఎస్ఆర్‌టీసీ ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు, భక్తులుఏ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## భరోసా టికెట్ కేటాయించాలని గోడపత్రిక ఆవిష్కరణ

*జనగామ, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*

జనగామ ఎమ్మెల్యే టికెట్ స్థానికుడు, బీసీ నాయకుడైన తనకే కేటాయించాలని సీనియర్‌న్యాయవాది జల్లి సిద్దయ్య కోరారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో భరోసా టికెట్ కేటాయించాలని గోడపత్రికను ఆవిష్కరించారు. గతంలో సీఎం కేసీఆర్ పాలకుర్తి టికెట్‌ను కేటాయించి అనంతరం స్థానికులకు అప్పగించడం జరిగిందని అప్పుడే తనకు జనగామ టికెట్ ఇస్తామని మాట ఇచ్చారని, జనగామ ప్రాంతం బీసీలకు అధిక ప్రాముఖ్యత ఉందని, బీసీ నాయకుడైన తనకు టికెట్ కేటాయిస్తే అధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. గతంలోమద్దూరు జడ్పీటీసీగా పనిచేసిన అనుభవంతో పాటు బారాస పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని టికెట్లు కేటాయించాలన్నారు. మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ఆరేళ్ల హరిరాములు, బారాస ముఖ్యనాయకుడు అశోక్‌కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీకి పూర్వ వైభవం తీసుకరావాలి

*జఫర్‌గడ్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*

టీడీపీని గ్రామగ్రామాన బలోపేతం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట రజనీకాంత్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట రజనీకాంత్ మాట్లాడుతూ టీడీపీ వల్లనే జఫర్‌గడ్ మండలం అభివృద్ధి చెందిందని కొనియాడారు. టీడీపీ హయాంలో సీసీరోడ్లు, గురుకుల కళాశాలలు, సబ్‌స్టేషన్లు, పక్కాగృహాలు, జన్మభూమి కార్యక్రమాలు ఇలా అనేక కార్యక్రమాలు చేసిందని తెలిపారు. రాష్ట్ర సమితి అవినీతిలో కూరుకపోయిందని ఇక్కడ ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అదేవిధంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గ్రూపు రాజకీయాలు చేసుకుంటూ అభివృద్ధిని మర్చిపోయారని ఈసందర్భంగా గుర్తుచేశారు. ఇచ్చిన హామీలు డబుల్‌బెడ్‌రూం, దళితులకు మూడు ఎకరాలు, మైనార్టీలకు 12శాతం



రిజర్వేషన్లు, దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ బంధు, అర్హులైన అందరికి ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేయాలని పిలుపునిచ్చారు. అలా చేయని పక్షంలో జఫర్‌గడ్ ప్రజానీకం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. కార్యక్రమంలో గట్టు ప్రసాద్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు బత్తిని ఎల్లయ్య పాల్గొనగా, చిల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు అనంతరం మండల పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**-టీడీపీ జఫర్‌గడ్ మండలపార్టీ నూతన కార్యవర్గం..:**

మండల పార్టీ అధ్యక్షులుగా శ్రావణబోయిన సోమనర్సయ్య, ఉపాధ్యక్షులుగా మెట్టుక ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కలకోట రమేస్, కోశాధికారిగా గజ్జి కొమురయ్య, కార్యదర్శులుగా మెరుగు సమ్మయ్య, మెట్టుక సారంగం, జి.నర్సింగం, బల్లెపు భిక్షపతి, గుడికందుల సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా కాసర ఏలియా, టీఎన్‌టీయుసీ మండల అధ్యక్షులుగా భిక్షపతి, తెలుగు యువత మండల అధ్యక్షునిగా శ్రావణబోయిన గణేష్, గ్రామశాఖ అధ్యక్షునిగా ఈర్ల ఎల్లస్వామిలను ఎన్నుకున్నారు.

## బీజేపీ నా మట్టి నా దేశం కార్యక్రమం

*తరిగొప్పుల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*



ప్రధాని నరేంద్రమోడీ సంకల్పించిన ఆజాదిక అమృత మహోత్సవంలో భాగంగా నాదేశం నా మట్టి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక శివాలయం నుంచి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, భువనగిరి పార్లమెంట్ కోకన్వీనర్ కొంతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టిసేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టిసేకరణ కార్యక్రమం ప్రతీ గ్రామం నుంచి దేశంలోని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ రాష్ట్రం ప్రతీ గ్రామం ప్రతీ ఇంటి నుంచి స్వాతంత్రం సిద్ధించిన 75సంవత్సరాల అమృతకాలం మహోత్సవంలో భాగంగా స్వాతంత్ర అమరవీరులను వారి త్యాగాలను ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలర్పించిన సైనికులు అమరవీరులను అందరిని స్మరించుకుంటు ఈ సేకరించిన మట్టిని ప్రత్యేక రైలు ద్వారా ఢిల్లీకి చేర్చి త్యాగాలకు గుర్తుగా అమరధామాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి రాం నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మచారి, మండల ఉపాధ్యక్షుడు తలకొక్కుల శ్రీనివాస్, కొన్నెరాజు, అశోక్, తోకల హరీష్, ఏదునూరి రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో మరణించిన కొమురమ్మకు ఆర్థికసాయం

*జఫర్‌గడ్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని రైలు ప్రమాదంలో మరణించిన పిడుగు కొమురమ్మ కుటుంబానికి జఫర్‌గడ్ మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కడియంశ్రీహరి ఆదేశాల మేరకు ఇటీవల స్టేషన్‌ఘన్‌పూర్‌లో రైలు ప్రమాదంలో చనిపోయిన పిడుగు కొమురమ్మ పదవ రోజు కార్యక్రమంలో పాల్గొని నాలుగు లక్షలు మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జఫర్‌గడ్ పాక్స్ చైర్మన్ కరుణాకర్‌రావు, మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, సర్పంచ్‌లు బొమ్మినేని పెద్దిరెడ్డి, గండి మల్లికా రమేష్‌గౌడ్, మేకల కేదారి గ్రామశాఖ అధ్యక్షులు గుండెబోయిన మల్లేశ్, మాజీ ఉపసర్పంచ్ ప్రేమదాస్, మాజీ అధ్యక్షుడు ఎండి.రంజాన్, పిడుగుకుమార్, గబ్బేట కుమార్, దర్శనాల కోమరి, కుంట చేరాలు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియంను కలిసిన జిల్లానేత బొల్లంపల్లి నాగేందర్

*లింగాలఘణపురం, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరిని శుక్రవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు పార్టీ జిల్లా నేత బొల్లంపల్లి నాగేందర్ తెలియచేశారు. పార్టీ అధినేత కేసీఆర్ కడియం శ్రీహరికి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఇవ్వడంపట్ల అభినందనలు తెలియచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేందర్‌తోపాటు సీనియర్ నాయకులు బోయిని రాజు, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్, ఆలయ మాజీ చైర్మన్ తీగల శ్రీనివాస్, బొల్లంపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్‌ను రద్దుచేయాలి

*జఫర్‌గడ్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కలిగిస్తున్న సీపీఎస్‌ను రద్దు చేయాలని పీఆర్‌టీయు మండలశాఖ అధ్యక్షులు సీతారామయ్య అన్నారు. శుక్రవారం పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పీఆర్‌టీయు రాష్ట్ర, జిల్లాశాఖ ఆదేశాల మేరకు భోజన విరామ సమయంలో సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆంజనేయులుకు సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కలిగిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో మండలశాక ప్రధాన కార్యదర్శి జి.సురేష్‌రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు చాడ గణేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్, దయాసాగర్, సీనియర్ సభ్యులు శ్రావణ్‌కుమార్, రామారావు, మాధవరావు పాల్గొన్నారు.



# సీపీఎస్‌ను రద్దుచేయాలి

<u>పాలకుర్తి, సెప్టెంబరు 1 (ప్రభాతవార్త) :</u>

ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కలిగిస్తున్న సీపీఎస్‌ను రద్దు చేయాలని పీఆర్‌టీయు మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైకాని వెంకన్న, వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పీఆర్‌టీయు రాష్ట్ర, జిల్లాశాఖ ఆదేశాల మేరకు భోజన విరామ సమయంలో సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రామారావుకు సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో నష్టం కలిగిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రావు, మండల అసోసియేట్ అధ్యక్షుడు రామానుజం, నాయకులు పాయం శోభారాణి, సంపత్‌కుమార్, లక్ష్మణ్‌రావు, రవీందర్, పోగు అంజనేయులు, ఏకాంబ్రం, సోమన్న, రవి, నందకుమార్, నర్సింహాస్వామి, బలరాం, చిట్యాల విజయకుమారి, సంధ్యారాణి,వకుళ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుల చిత్రపటానికి పాలాభిషేకం

<u>దేవరుప్పుల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :</u>



దేవరుప్పుల మండలం జాతీయ రహదారి ప్రధాన చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు శుక్రవారం మహిళా సంఘాల సీఏలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీఏల మండల అధ్యక్షురాలు ఎడ్ల సులోచన మాట్లాడుతూ రక్షాబంధన్ కానుకగా మహిళా సంఘాల సహాయ సీఎలకు రూ.5వేల నుంచి రూ.8వేలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వ్యులుజారీచేసిన సందర్భంగా మహిళసంఘాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్‌రెడ్డి, సీసీ సదానందం, సోమనాథం, ప్రేమలత, ఉమాదేవి, సావిత్రి, శారద, మల్లేశ్, మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## వేతనాల పెంపుతో వీఓఏల హర్షం

<u>బచ్చన్నపేట, సెప్టెంబరు1 ప్రభాతవార్త :</u>



రాఖీ పండుగ సందర్భంగా ప్రభుత్వం మహిళా సంఘ సహాయకుల వేతనాల పెంపు, జీవో జారీచేయడంపై వీఓఏలు హర్షం వ్యక్తంచేశారు. ఈమేరకు శుక్రవారం బచ్చన్నపేటలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాల పెంపు జీవో జారీచేయడం హర్షనీయమని సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ కొండ హరికృష్ణ, వార్డుసభ్యులు, సీసీలు, వీఓఏలు గంగం వాణి, తౌటి బాలకిషన్, కర్రె రాజు,సద్ది లలిత, సిద్ధార్థ, వెంకటలక్ష్మి, లావణ్య, ఉపేంద్ర, రమ్య, ప్రేమలత, మానస, యాదలక్ష్మి, పద్మ, బుచ్చిరాజు, రేణుక, రవీందర్, నవీన్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకంచేసిన మహిళలు

<u>చిల్పూర్, సెప్టెంబరు1 ప్రభాతవార్త :</u>

చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం మండల వీవో అధ్యక్షురాలు ఏదునూరి రమాదేవి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ జీతాలు పెంచడం వల్ల చాలా ఆనందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం ఈ రమేష్‌కుమార్, సీసీ కనకచంద్రం, ఆపరేటర్ రమాదేవి, వీవో శ్యామల, కరుణ, మాధవి, సుధ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

<u>దేవరుప్పుల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :</u>



దేవరుప్పుల మండలకేంద్రంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసినట్లు బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు ఆదేశానుసారం గ్రామంలోని ఎనిమిది మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ కుటుంబంలో సంతోషం నింపాలని, తల్లిదండ్రులకు బారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకం అమలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, గ్రామపార్టీ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ తోటకూరి దశరత, రామచంద్రు, జోగు ఐలుమల్లు, ఆలకుంట్ల యాదగిరి, తోటకూరి కృష్ణయ్య, అశోక్, రమేష్, సోమయ్య, వెంకటయ్య, అబ్బసాయిలు, మల్లేశ్, యాదగిరి, కొండయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకు గురవుతున్న కెనాల్ దారి

### అధికారులు చర్యలు తీసుకోవాలి

<u>తొర్రూరు,సెప్టెంబర్ 01,ప్రభాతవార్త</u>

మండల కేంద్రంలోని డిబిఎమ్-59 కెనాల్ కాలువ దారి కబ్జా చేస్తున్నారని వెంటనే అధికారులు విచారణ చేసి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అధికారులను కోరారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని పిఎస్ఆర్ పాఠశాల పక్కనుండి వస్తున్న డిబిఎమ్-59 కెనాల్ దారిని ఆక్రమించుకుంటున్న కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని నీటి పారుదల కార్యాయంలో అటెండర్ రాజేశ్వరికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల దారులు కబ్జాకు గురవుతున్న అధికారుల పర్యవేక్షణ లేదని విమర్శించారు.పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు కొరకే అయితే వారి సొంత భూమి నుండి మాత్రమే కంచెను తిప్పుకోవాలని కెనాల్‌పై తిప్పడం ఏంటని అన్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి కెనాల్‌ను కబ్జా చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి వార్త

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న పొలాపెల్లి రంజిత్‌రెడ్డి

<u>చిల్పూర్, సెప్టెంబరు1 ప్రభాతవార్త :</u>



చిల్పూర్ మండలంలో ఉన్నటువంటి శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని శుక్రవారం మాజీ మండల అధ్యక్షులు పొలాపెల్లి రంజిత్‌రెడ్డి సతీమణి మాధవి జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి దైవదర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వీరితోఆపటుగా పింగిళి రాజశేఖర్‌రెడ్డి చరణ్య, పొలేపల్లి సంధ్య మాధిరెడ్డి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## వానదేవతలకు వనభోజనాలతో మొక్కులు అప్పగింత

<u>చిల్పూర్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :</u>



చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామంలో శుక్రవారం వనదేవతలకు గ్రామంలో అందరు వారి పొలాల వద్దకు వెళ్లి వానదేవతలకు మొక్కులు చెల్లించి వారి పాడిపంటలు పండాలని, ఆయురారోగానయలతో ఉండాలని వనభోజనాలు చేశారు. బీజేపీ మండల అధ్యక్షులు వద్దుల కుమార్, గ్రామ రైతులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ వార్షిక తనిఖీ

<u>తరిగొప్పుల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :</u>

వార్షిక తనిఖీలలో భాగంగా జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తరిగొప్పుల మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ చేయించి కిట్ బాక్సులను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో గల వివిధ రికార్డులను, ఫైళ్లను తనిఖీ చేసి పీఎస్ పరిధిలోగల క్రైమ్ రిపోర్టు తీరును, మండలంలో వివిధ సమస్యల గురించి వివరణ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎస్ఐ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎమ్మెల్యేను కలసిన చిరు వ్యాపారులు

*భూపాలపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిని జయశంకర్ భూపాలపల్లి చిరు వ్యాపారుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంతెన రాజేశ్వర్ ఆద్వర్యంలో చిరు వ్యాపారులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసిఆర్ ఎంతో నమ్మకంతో భూపాలపల్లి అసెంబ్లీ టికెట్‌ను బిఆర్ఎస్ పార్టీ నుండి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలపటంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించటం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల తిరుపతి, లచ్చన్న, శ్రీధర్, రాజు, రంజిత్‌కుమార్, రాములు, బాబురావు, వెంకన్న, మల్లేష్, కరుణామయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం ఆద్వర్యంలో పోస్టర్ విడుదల

*కోల్‌బెల్ట్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 7 వరకు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, శేఖర్, రవికుమార్, కోమల, స్వర్ణలత, మహేందర్, రమేష్, రవి, మల్లేష్, రాజయ్య, రజిత, శారద, రోజా తదితరులు పాల్గొన్నారు.

## విద్రోహ దినంగా పాటించిన ఉద్యోగులు

*భూపాలపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాద్యాయ సంఘాల పిలుపు మేరకు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను చేపట్టారు. రాబోయే ఎన్నికల షెడ్యూల్‌కు ముందె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరుతూ, వెంటనే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు, గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన

*భూపాలపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను పురస్కరించుకొని చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంను చేపట్టారు. ఈ కార్యక్రమంకు వార్డు కౌన్సిలర్ మేకల రజిత-మల్లేష్ ముఖ్య అతిధిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేపట్టారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీ టీచర్ ఎం భారతి, ఆయా విమల, ఆశ వర్కర్ స్వరూప పాల్గొన్నారు.

## తాపీ మేస్త్రీల మండల అధ్యక్షులుగా కట్ల సురేష్

*టేకుమట్ల, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*



మండలంలోని రామకిష్టాపూర్ (టి) గ్రామ తాపీ మేస్త్రీల సంఘం టౌన్ అధ్యక్షుడిగా కట్ల సురేష్, ఉపాధ్యక్షుడిగా వేమ యోగానందంలను ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు తాపీ మేస్త్రీల సంఘం మండల అధ్యక్షుడు రాం రాంచందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా ఎండీ రబ్బానీ, కోశాధికారిగా ఇండ్ల రాజేందర్, బోండ్ల సతీష్, ముఖ్యసలహాదరులుగా పెద్దోజు మల్లయ్య, కట్ల శ్రీనివాస్ మడిపోజు సాధనందంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కట్ల సురేష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో నన్ను తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడిగా ఎనుకున్న తాఫీ మేస్త్రీల సంఘం మండల నాయకులందరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజులో తాపీ మేస్త్రీల సమస్యల పై తాపి కట్ల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు నిమ్మల స్వామి, అంబరగొండ మనోహర్, తిరుపతి, స్వామి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ వాహనదారులందరూ తీసుకోవాలి

*టేకుమట్ల, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల యువతీ, యవకులకు డ్రైవింగ్ నేర్పించి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందజేయడం జరుగుతుందని గండ్ర మోహన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి అనా న్నరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి, వరంగల్ రూరల్ జెడ్పిచైర్‌పర్సన్ భూపాలపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు హాజరై మట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి యువతీ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ అందజేయడం జరుగుతుంది అన్నారు. పదవ తరగతి చదివి నిరుద్యోగులుగా నివసిస్తున్న యూవకులందరికి ఇది ఒక వరంగా భావించి డ్రైవింగ్ లైసెన్స్ ఉపాధికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు సట్ల రవి, వైస్ ఎంపిపి పోతనవేణి ఐలయ్య, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి సర్పంచ్‌లు పోలాల సరోత్తంరెడ్డి, ఉద్దమారి మహేష్, బిళ్ళకంటి ఉమేందర్‌రావు, నల్లబెల్లి రమ రవీందర్ అది సునిత రఘు, సంగి రవి గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ యూత్ నాయకులు అక్రమ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు కృషి చేయాలి

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*



గార్ల రైల్వేస్టేషన్ నందు గల ప్రధాన సమస్యలను పరిష్కరిస్తు స్టేషన్ అభివృద్ధి పనులను చేపట్టాలని గార్ల రైల్వే ప్రయాణికుల కమిటి సౌత్‌సెంట్రల్ రైల్వే డిఆర్‌ఎం అధికారిని కోరారు. శుక్రవారం రైల్వేస్టేషన్‌ల తనిఖీలో భాగంగా డోర్నకల్ రైల్వేస్టేషన్‌కు వచ్చిన డిఆర్ఎం అధికారిని మండల కమిటి ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల చేసి ప్రయాణికులకు మరింత సౌకర్యంను అందుబాటులోకి తీసుకవచ్చినందుకు మండలం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయనకు గార్లరైల్వేస్టేషన్‌లోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతు వినతి పత్రంను అందించి కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఏజన్సి మండలమైన గార్ల చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వివిధ పట్టణాలకు రైల్వేప్రయాణం ద్వారా స్టేషన్‌కు యేటా కోటిన్నర రూపాయల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రైల్వేస్టేషన్‌లో 1వ, 2వ ఫ్లాట్‌ఫారంలను, షెడ్‌లను విస్తరిస్తు మరమ్మతులు చేపట్టాలని, రైల్వేబండి సమాచారం కొరకు ఫ్లాట్‌ఫాంలో డిస్‌ప్లేబోర్డులను ఏర్పాటు చేయాలని, మణుగూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో అదనంగా రిజర్వేషన్లసంఖ్య, జనరల్‌బోగిలను పెంచాలని కోరారు. విద్యుత్, మరుగదొడ్ల, మంచినటి సౌకర్యం, విశ్రాంతిగదులు, ప్రయాణికులు కూర్చోవడానికి సీట్లసంఖ్యను ఏర్పాటు చేయాలని, రాకపోకలకు సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. పుష్‌పుల్ ప్యాసింజర్, సింగరేణి రైళ్ళను పునరుద్ధించాలని, ప్రయాణికులకు అవసరాలు పెరిగిపోతున్న నేపద్యంలో శాతవాహన, ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్ రైళ్ళను గార్లరైల్వేస్టేషన్‌లో నిలుపుదలకు కృషిచేసి ప్రజలకు మరింత సౌకర్యంను పెంచాలని వినతి పత్రంలో కోరుతు విన్నవించినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రావూక విమల్‌కుమార్‌జైన్, కట్టెబోయిన శ్రీనివాస్, జి.సక్రు. గిన్నారపు మురళి తారక రామారావు, జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణ, గుగలోత్ శ్రీనివాస్, కందునూరి ఈశ్వరలింగం, తదితరులన్నారు.

## పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దించాలి

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దించాలని ప్రొగ్రెసివ్ టీచర్స్ యూనియన్(పిఆర్‌టియు) మండల అద్యక్షులు చింతనిప్పు రమేష్ డిమాండ్ చేశారు. సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తు మండలశాఖ ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ స్వాతిబిందుకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు పిఆర్‌టియు రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం పెన్షన్ విద్రోహ ధినంగా పాటించడం జరిగిందని తెలిపారు. సిపిఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాద్యాయులకు, కుటుంబ సభ్యులకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమాలోచనలు చేసి వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా బాధ్యులు సురేందర్‌రెడ్డి, ఉపాద్యాయులు రేణుక, స్వప్న, వెంకటరెడ్డి, రమణ, బాస్కర్, శ్రీను, తదితరులున్నారు.

## గొడవలు వద్దు రాజీలు ముద్దు

*గార్ల, సెప్టెంబర్1 ప్రభాతవార్త:*



వివిధ రకాల ఒకరిపై ఒకరు పెట్టుకున్న కేసులను ఇంతటితో సమసి పోవాలనే సదుద్దేశ్యంతో లోక్‌అదాలత్ ద్వారా గొడవలు వద్దని రాజీపడితే కేసులను కొట్టివేసుకొనుటకు సదావకాశమున్నదని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపారు. ఉచిత న్యాయ సేవాఅధికార సంస్థ ఈనెల 1నుండి 9వ తేది వరకు మహబూబాబాద్ అదాలత్ కోర్టులో నేషనల్ లోక్‌అదాలత్ సౌకర్యం ఉందని యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న చీటింగ్, వివాహబంధానికి సంబంధించిన కేసులు, దొంగతనం, ఇతర రాజీపడదగ కేసులను లోక్‌అదాలత్‌లో రాజీపడితే కేసులను కొట్టివేయబడుతాయని సూచించారు. ఆసక్తి గలవారు తమయొక్క ఆధార్‌కార్డుతో మహబూబాబాద్ అదాలత్ కోర్టులో సంప్రదించాలని ఆయన పెర్కొన్నారు.

# సామాజిక ఉద్యమకారునికి మదర్‌థెరిస్సా సేవా పురస్కారం



మహబూబాబాద్, ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాకు చెందిన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోతు కిషన్‌నాయక్‌కు మదర్‌థెరిస్సా సేవా పురస్కారం లభించింది. ఆగస్టు 31రాత్రి విజయవాడలోని హనుమంతరాయ గ్రంథాలయంలో లయన్స్‌క్లబ్ ఇంటర్నెషనల్ విజయవాడ, ఎక్స్‌రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సామాజిక సేవలు అందించిన వారిని గుర్తించి మదర్‌థెరిస్సా సేవా పరస్కారాలు ప్రదానం చేయగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి గుగులోతు కిషన్‌నాయక్‌కు అతడు చేసిన సేవా పురస్కారానికి గాను ఈ అవార్డు వరించింది. ఈ అవార్డును విజయవాడ ఎంఎల్‌ఏ మల్లాడి విష్ణు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎపిఐడిసి చైర్మన్ బండి పున్యశీల, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సుధాకర్‌బాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు విద్యాదర్‌రావు, ఎక్స్‌రే సాంస్కృతిక సాహిత్య అకాడమి చైర్మన్ కొల్లూరి చంద్రశేఖర్‌రావుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక సేవలు అందిస్తూ గ్రామాల్లో అనేక చైతన్య, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు, పేద బాలికలకు, అనాధలకు, వృద్దులకు, వికలాంగులకు చేసిన సేవలకు గాను అవార్డు దక్కిందన్నారు. అదేవిధంగా గిరిజన తండాల్లో ఉచిత వైద్యశిభిరాలు, మద్యపాన నిషేదంపై, మూఢనమ్మకాలపైన, బాల్యవివాహాలపైన తదితర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడినందుకు గాను అవార్డు లభించడం ఎంతో సంతోషకరం అన్నారు. గతంలో కూడా వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డు, మహాత్మపూలే, సావిత్రిబాయిపూలే, అంబేద్కర్ జాతీయ అవార్డులు, అబ్దుల్‌కలాం, కొమురంభీం, సాహుమహరాజ్, మహాత్మగాంధీ, ఇందిరా ప్రియదర్శిని అవార్డులు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహబూబాబాద్ జిల్లాలో ఐదు సార్లు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు తీసుకోవడం జరిగిందన్నారు. మదర్‌థెరిస్సా సేవా పురస్కారం రావడంలో కృషిచేసిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# మతోన్మాద బిజెపిని ప్రతిఘటించండి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్01, ప్రభాతవార్త

దేశంలో బిజెపి పాలనలో అన్ని రాష్ట్రాల్లో మతోన్మాదం పెరిగిపోయిందని దేశ ప్రజల సామాజిక, ఆర్థిక, ప్రాణభద్రతకు ముప్పు వాటిల్లుతుందని మతోన్మాద బిజెపిని ప్రతి ఒక్కరు ప్రతిఘటించాలని సిపిఎం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో బిజెపి పాలనలో అనేక రాష్ట్రాల్లో మైనార్టీలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. మతోన్మాద శక్తుల మూలంగా దేశ ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ జిడిపి రోజురోజుకు పడిపోతుందని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జిడిపి పెరిగిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దశాబ్దకాలంగా ఉపాధి, ఉద్యోగాలు లేక యువతశక్తి నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం 7.5శాతానికి పెరిగిపోయిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అందకపోతే సిపిఎం పార్టీ దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ఈ ససమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గునిగంటి రాజన్న, శ్రీను, వెంకన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జీవితభీమా వారోత్సవాలు



మహబూబాబాద్, ప్రభాతవార్త

భారతీయ జీవితభీమా సంస్థ 66సంవత్సరాలు పూర్తిచేసుకొని 67వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ కార్యాలయంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చిన మొదటి పాలసీదారునితో మొదటిరోజు వారోత్సవాలను ప్రారంభించారు. కార్యాలయానికి వచ్చిన పాలసీదారుల సమస్యలు తెలుసుకొని వారి పనులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని కోరారు. పాలసీదారులే మన దేవుళ్లుగా భావించాలన్నారు. అనంతరం పాలసీదారులకు, కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవితభీమా సంస్థలో పనిచేయడం మాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. పాలసీదారులకు అనుకోకుండా ప్రమాధం సంభవిస్తే వారి కుటుంబానికి ఆర్థికంగా ఎల్ఐసి అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో దేశంలోనే మొదటిస్థానంలో ఉందని కొనియాడారు. పాలసీ కాలం పూర్తి అయిన వారం రోజుల్లోనే డబ్బులను వారి ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. పాలసీదరునికి అనుకొని ప్రమాధం ఎదురైతే పాలసిదారుని నామిని ఖాతాలో వారం రోజుల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. మరే ఇతర కంపెనీలు చెల్లించని డెత్‌క్లమ్‌లు జీవితభీమా సంస్థ చెల్లిస్తుందదనంలో అతిశయోక్తిలేదు. జీవిత భీమా సంస్థ ఇంతగా ఎదగడానికి మా ఏజెంట్లు మూలస్థంభాలని కొనియాడారు. వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ నెలలో ఏజెంట్ మిత్రులు అధికమొత్తంలో పాలసీలు చేసి డివిజన్ లెవల్‌లో మహబూబాబాద్ బ్రాంచ్‌ను మొదటిస్థానంలో నిలుపాలని కోరారు. దీంతోపాటు డెవలప్‌మెంట్ ఆఫీసర్ పనితనం, కార్యాలయ సిబ్బంది శ్రమ వీటన్నింటికి తొడవడంతో నేటికి మొదటివరుసలో ఉన్నామన్నారు. వారోత్సవాల్లో భాగంగా రెండవరోజు ఎజెన్సీడే నిర్వహిస్తామని, మూడవ రోజు స్టాఫ్‌డే నిర్వహిస్తామని, అదేరోజు గురుదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఐదవ రోజు సీనియర్లకు సన్మాన కార్యక్రమంతో వారోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎడియం నాగమణి, అసిస్టెంట్ మేనేజర్‌లు ప్రవీణ్, శ్రీనివాసులు, కార్యాలయ ఉద్యోగులు రవికుమార్, హన్మంతుబాబు, మంగ్య, యాకుబ్‌అలీ, సుజాత, ఆనంద్, మల్లేశం, శంకర్, ప్రణయ్, మల్లయ్య, నవీన్, ఏకాంబ్రంచారి, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్, ఏజెంట్‌లు బెల్లంకొండ శ్రీనివాస్(లియాఫి డివిజనల్ ట్రెజరర్), వై.శ్రీరాములు(జోనల్ ఈసి మెంబర్), బి.రామచంద్రు(లియాఫి బ్రాంచ్ అధ్యక్షుడు), ఎస్.కె మధార్(డివిజనల్ నాయకులు), పాశం శ్రీనివాస్, పాలసీదారులు, సిబ్బంది దస్తగిరి, హమీద్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఎల్-1 విజయవంతం కావాలి

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

ఇస్రో శాస్త్రవేత్తలు సూర్యమండలం మీదకు ప్రయోగించబోతున్న ఆదిత్య ఎల్-1 విజయవంతం కావాలని పట్టణంలోని వర్సటైల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎండి ఖలీద్‌పాషా కోరారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులతో కలసి ఆల్ ది బెస్ట్ ప్లకార్డులు ప్రదర్శించారు. ఉపాధ్యాయుడు ప్రవీణ్ ఆదిత్య ఎల్-1 నమూనాను తయారుచేసి అది ఏ విధంగా పనిచేస్తుంది దాని ఉపయోగాల గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన్, వినోద్, హాఫీజ్, జైపాల్, అక్బర్,




మీనాక్షి, జరీనా, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

### సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

మరిపెడ, సెప్టెంబర్01, ప్రభాతవార్త



సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కందుకూరి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 80మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. దగ్గు, జలుబు, జ్వరం వచ్చినట్లైతే వెంటనే స్థానిక వైద్యశాలలకు తీసుకరావాలన్నారు. మనం నివసించే ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్‌బాల్స్‌గాని, కిరోసిన్ గాని చల్లాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. భోజనం చేసేముందు కాళ్లు,చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఆయన వెంట వైద్యసిబ్బంది తదితరులు ఉన్నారు.

### ఓటరు జాబితాలో పేర్లు సరిచూసుకోవాలి

మరిపెడ, సెప్టెంబర్1, ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాలలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్నందున ప్రతి ఓటరు తమ పేర్లను సరిచూసుకోవాలని మరిపెడ తహశీల్దారు సైదులు అన్నారు. శుక్రవారం తహశీల్దారు కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. ఓటర్లు తమ ఓటుహక్కు నమోదు అయిందా లేదా అని పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించిన ఓటరు లిస్టులో పేరు చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించిన ఓటరులిస్టులో పేర్లు చూసుకోవాలన్నారు. సెప్టెంబర్ 2,3తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులను ఓట్లు లేనివారు, తప్పులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటర్ల నుండి ఎలాంటి పిర్యాదులు వచ్చినా పూర్తి బాధ్యత బిఎల్‌వోలదే అన్నారు. ఆయన వెంట డిప్యూటి తహశీల్దారు నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్‌ను రద్దు చేయాలి



మహబూబాబాద్, సెప్టెంబర్01, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దుచేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం పిఆర్‌టియు రాష్ట్ర శాఖ ఆధేశాల మేరకు జిల్లాలోని అన్నిమండలాల పాఠశాలల్లో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపి తహశీల్దార్లకు మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఎవోకు వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక రాష్ట్రాల్లో ఇప్పటికే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌గా మార్చారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోకూడా రెండు లక్షల మంది ఉపాధ్యాయులకు లాభం చేకూరే విధంగా పాత విధానాన్ని తీసుకరావాలన్నారు. సెప్టెంబర్ మొదటి రోజున పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ కాంట్రిబ్యూటరి పెన్షన్ విధానం రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, నాయకులు యాకయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### దృవపత్రాల పరిశీలన

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త

జిల్లాలోని కస్తుర్భాగాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, పిజిసిఆర్‌టి, సిఆర్‌టి, పి.ఈటి ఖాళీలను తాత్కాలికంగా కాంట్రాక్టు పద్దతిన భర్తీ చేయుటకు అర్హతగల ఎంపికైన అభ్యర్థుల నుండి దృవపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవార పెర్కొన్నారు. ఇటీవల భర్తీ చేయగా మిగిలిన ఖాళీలు పిజిసి ఆర్‌టి-4, సిఆర్‌టి-5, పి.ఈటి'1 ఉన్నాయని వీటి భర్తీ కోసం 4లేదా5 తేదీల్లో దృవపత్రాల పరిశీలన, కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఇటీవల ప్రకటించిన మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుందన్నారు.

# గొడవలు వద్దు - రాజీలు ముద్దు

పెద్దవంగర, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త)

గొడవలు వద్దు - రాజీలు ముద్దు అనే నినాదంతో ఉచిత న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 9వ తేదీ వరకు మొదటి జ్యూడిషియల్ కోర్టు(తొర్రూరు)లో నేషనల్ లోక్ అదాలత్ ఉందని ఎస్సై రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతూనే ఉంటాయని కలిసుంటాము అనే నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయని అన్నారు. ఈ లోక్అదాలత్లో



యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్నదొంగతనం కేసులు, ఇతర రాజీ పడదగు కేసులకు సంబంధించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దినికోసం పిర్యాదుదారు, నేరస్థులు అందరు తమ ఆధార్కార్డు తీసుకొని మొదటి జ్యూడిషియల్ కోర్టుకు హాజరుకావాలని కోరారు.

# తొర్రూరు వార్త

## రైతులకు అవగాహన కలిగించాలి

తొర్రూరు రూరల్, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త)



తడి,పొడి పద్ధతిలో వ్యవసాయం చేసే విధానంపై రైతులకు అవగాహన కలిగించాలని చేయూత రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఎండి ఎం.రమేష్ అన్నారు. శుక్రవారం చేయూత రూరల్ సొసైటి కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో కోఆర్డినేటర్లకు ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. పంటకు నీరుపెట్టి ఆరబెట్టడం ద్వారా ప్రమాద కాలుష్య కారకమైన మీథేన్ వాయువు విడుదల తగ్గుతుందన్నారు. ఈ విధానంలో వరిసాగు చేయడం వలన వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 15755మంది రైతులకు 42180 ఎకరాలు మన ప్రాజెక్టుకు అనుబంధంగా పనిచేస్తుందన్నారు. స్వచ్ఛంద సేవాసంస్థ డైరెక్టర్ శ్రీదేవి, జిల్లా కోఆర్డినేటర్ రాజేష్, క్లస్టర్ ఆర్డినేటర్ ఉపేందర్లతో పాటు 15మంది కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

తొర్రూరు,సెప్టెంబర్ 01,(ప్రభాతవార్త)



ఉపాధ్యాయ,ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సిపిఎస్ విద్రోహ దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి తహసిల్దార్ వినోద్ కుమార్కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఫెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని అది భిక్ష కాదని విమర్శించారు.2003 డిఎస్సీ వారికి న్యాయం చేయాలని అన్నారు.ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్‌ను ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు అధ్యక్షులు బొజ్జ సురేందర్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర సువాసినిల కుంకుమార్చన పూజ

తొర్రూరు,సెప్టెంబర్ 01,(ప్రభాతవార్త)

సుందర సత్సంగ్ ఆధ్వర్యంలో స్థానిక మురళీకృష్ణ మందిరంలో ఘనంగా సహస్ర సువాసినిల కుంకుమార్చన పూజ శుక్రవారం నిర్వహించారు.పూజ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ కుంకుమార్చన పూజ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.సుందరసత్సంగం గురువు రజతోత్సవలను పురస్కరించుకొని అధ్యక్షురాలు మాశెట్టి జమున ఆధ్వర్యంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.శుక్రవారం ఉదయం గణపతి పూజ సర్వదేవత ఆవహణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.శనివారం రోజున పట్టణ ప్రజల శ్రేయస్సు కోసం కలశాభిషేకంతో సహస్ర సువాసనలచే పంచ నదుల తీర్థంతో స్వామి వారికి అభిషేక కార్యక్రమాలు దేవత హోమాలు,సర్వదా సంరక్షణ కలిగించే మహామ ంత్ర హవనములు,విష్ణు సహస్రనామ పారాయణం,ఆదివారం రోజున చండీ హోమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమాలు 6వ తేది వరకు ఉంటాయని తెలిపారు.ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని కృపకు పా త్రులు కాగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మోహన్‌రెడ్డి,మాశెట్టి రమేష్,పసుమర్తి శాంత,నూనె స్వరూపతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## సమరయోధుల ఆశయ సాధనకు కృషిచేయాలి

పెద్దవంగర, సెప్టెంబర్01, (ప్రభాతవార్త)

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి సోమయ్య అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో మేరా మిట్టి-మేరా దేశ్ కార్యక్రమాన్ని గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రారంభించి పవిత్ర మట్టిని సేకరించారుతీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో పవిత్రస్థలం నుండి గాని, అమరవీరుల ఇంటి నుండి గాని మట్టిని సేకరించి ఢిల్లీలో సమరయోధుల స్మారకంగా నిర్మిస్తున్న అమృతవనంలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆనాటి పోరాటయోధుల వీరత్వాన్ని, పోరాటస్ఫూర్తిని, దేశభక్తిని నేటి తరానికి అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాముగౌడ్, జిల్లా కార్యదర్శి పరుపాటి రామ్మోహన్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మురబోయిన కుమార్, సోమయ్య, ముఖేష్, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని వినతి

నర్సింహులపేట,సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త)

టిఎస్ పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాల్లోని ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1 విద్రోహ దినంగా సందర్భంగా శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ స్థానిక తహశల్దార్ వివేక్‌కు వినతి అందచేశారు.అనంతరం మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే సిపిఎస్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు కొండ సంజీవ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,అసోసియేట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, సభ్యులు శేఖర్, ప్రసాద్, సీనయ్య,రాజేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

ఇనుగుర్తి, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త)



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో గ్రామ మిల్లర్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వరిపెల్లి లింగన్న, ఉపాధ్యక్షులుగా చెదుపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పింగిలి రాజిరెడ్డిలను ఎన్నుకున్నారు. బొబ్బిలి ముత్తయ్య,పెద్ద యాకన్న, చిరబోయిన సతీష్, రణదీర్, బొమ్మెర సందీప్, శీలం శ్రీను, అయినాల కిరణ్, చెదుపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు

పెద్దవంగర, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త)



పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు అని పెద్దవంగర యుఎస్పిఎస్ నాయకులు ఎర్ర వెంకన్న, సోమారపు ఐలయ్యలు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిక్కాల సతీష్, పాకనాటి ప్రతాప్‌రెడ్డి, గుగ్గిరం శేఖర్, ధర్మారపు రమేష్, బొమ్మెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త)

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని మండల కాంగ్రెస్ నాయకులు బైరు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బత్యం సోమయ్య తెలంగాణ ఆర్టీసి కండక్టర్‌గా విదులు నిర్వహించి,పదవి విరమణ పొందిన క్రమంలో శుక్రవారం స్వగృహంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన సోమయ్య దంపతులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం సన్మానించిన వారిలో రిటైర్డు ఉపాధ్యాయులు పంజాల సోమనర్సయ్య, అశోక్‌రెడ్డి,సుధాకర్‌లు సన్మానించారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని వినతి

నర్సింహులపేట,సెప్టెంబర్ 1, (ప్రభాతవార్త)

టిఎస్ పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాల్లోని ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1 విద్రోహ దినంగా సందర్భంగా శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ స్థానిక తహశల్దార్ వివేక్‌కు వినతి అందచేశారు.అనంతరం మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే సిపిఎస్ విధానం రద్దుచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొండ సంజీవ,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి,అసోసియేట్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి,సభ్యులు శేఖర్, ప్రసాద్, సీనయ్య,రాజేష్,కుమార్ తదితరులు



పాల్గొన్నారు.

ఇనుగుర్తి: సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని టిపియుఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1 విద్రోహ దినంను పురస్కరించుకుని భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియచేస్తూ,స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాగి సోమనర్సయ్య చారి,మండల సంఘం బాధ్యులు శ్రీనివాస్,రాజు, మధుబాల,సామల రమేష్ ఉపాధ్యాయులు కోటి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్యా తండాలో ఘనంగా తీజ్ వేడుక



**గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని అక్యాతండాలో శు క్రవారం తీజ్ వేడుకను అక్కడి లంబాడ గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. తండాలో తొమ్మిది రోజుల పాటు తీజ్ బుట్టలకు ప్రతి నిత్యం పూజలు నిర్వహించిన మహిళలు శుక్రవారం డప్పు చప్పుళ్ళ, నృత్యాల మధ్య ఊరేగింపుగా తీజ్‌లతో వెళ్లి నీటిలో నిమజ్జనం చేసారు. తొమ్మిది రోజుల పాటు సేవాలాల్ మహరాజ్, మేరిమాయాడిలను పూజిస్తూ తీజ్‌ల వద్ద సందడి చేసిన తండావాసులు చివరి రోజు శుక్రవారం నాడు కడావుతీజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్‌బండారో వేడుక జరిపారు. వేడుక నేపథ్యంలో తండాకు చెందిన గోర్‌సేన జిల్లా అధ్యక్షుడు బానోతు సురేష్ మాట్లాడుతూ ల ం బ ా డ ీ గిరిజనులకు అంత్యంత ప్రీతిపాత్రమైన తీజ్ వేడుకలను ప్రతి తండాలో ఘనంగా జరుపుకుంటారన్నారు. తీజ్ వేడుకలు మొదటిరోజు గావుగాలేరుతో ప్రారంభమై బోరడితీజ్, డమోళితీజ్, గన్‌గోర్‌తీజ్, చివరికి కడావుతీజ్‌తో వేడుకలు ముగుస్తాయని, తీజ్ ఉత్స వాలు నిర్వహించే తొమ్మిది రోజులు కూడా తండాలకు చెందిన పెళ్లికాని యువతులు




## సిపిఎస్ విధానం రద్దు చేయాలి



**కేసముద్రం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా టిపియుఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాగి సోమనర్స య్యాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన ్షన్ విధానాన్నే పునరుద్దరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార యృక్రమంలో టిపియుఎస్ మండల భాధ్యులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**కేసముద్రం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

కేసముద్రం స్టేషన్, విలేజి కేసముద్రంలలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ శుక్రవారం పరామర్శించారు. కేసముద్రం పట్టణానికి చెందిన ట్రాన్స్‌పోర్టు గుమస్తా ఎండి హుసేన్ ఇటీవల మృతి చెందగా వారి ఇంటికి వెళ్లిన బలరాంనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేసారు. అదే విధంగా విలేజి కేసముద్రంలో తోట ఉప్పలయ్య, అబ్బగాని వీరస్వామిలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్ యలను కూడా పరామర్శించిన బలరాంనాయక్ వారికి ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు దస్రునాయక్, అల్లం నాగేశ్వర్‌రావు, రావుల మురళి, పోలేపల్లి వెంకట్‌రెడ్డి, మసాడి శ్రీనివాస్, బానోతు వెంకన్న, తరాల సుధాకర్, బోడ విక్కి, అల్లం గణేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకై అసెంబ్లీలో తీర్మాణం చేయాలి

**-పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి**



**గణపురం, సెప్టెంబంత్ 1, ప్రభాతవార్త**

సిపిఎస్ రద్దుకై అసెంబ్లీలో తీర్మాణం చేయాలని పిఆర్టీయూ జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి అన్నారు. ఫెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలోని ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హజరై, విరామ సమయంలో ప్రతి పాఠశాలలో నిరసనను తెలిపారు. అనంతరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి అధ్యక్షతన స్థానిక తహాశీల్దార్, జిల్లా పరిపాలన అధికారికి వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004సెప్టెంబర్ 1నుండి అమలులోకి వచ్చిన నూతన ఫెన్షన్ విధానం వల్ల రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ తర్వాత, పాత ఫెన్షన్ విధానం లేకపోవడం వల్ల వారి జీవన స్థాయి ప్రమాణాలు పడిపోయి, వారి జీవితాలు ఇబ్బందుల్లోకి పడే ప్రమాదం ఉందని, ఉద్యోగికి తన ఉద్యోగ విరమణ తర్వాత ఫెన్షన్ పొందే హక్కు రాజ్యాంగన ద్వారా జీవించే హక్కుగా కల్పించబడిందని, ఫెన్షన్ భిక్ష కావు, హక్కు అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు, ఉద్యోగి విరమణ తర్వాత వారికి కల్పించే పూర్తి బాధ్యత ఆయా ప్రభుత్వాలదేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈనూతన ఫెన్షన్ విధానంను రాష్ట్ర ప్రభుత్వం అడాప్ట్ చేసుకోవడం వల్ల రాష్ట్రంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు చాలీచాలని ఫెన్షన్‌తో దుర్భర జీవనంను కొనసాగిసుత్నుఅ్నరని, షేర్ మార్కెట్‌పై ఆధారపడిన ఈపెట్టుబడుల ఫెన్షన్ విధానంను రద్దు పరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్కండ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా వెంటనే సిపిఎస్ విధానం రద్దు పరుస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి, పిఎఫ్ఆర్‌డిఏ నుండి వైదొలుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపి, పాత ఫెన్షన్ విధానంను పునరుద్ధరించి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి హరిప్రసాద్, మండల శాఖ అధ్యక్షుడు బండి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి పులుమాటి రమేష్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షులు బిళ్ల విజయ, జిల్లా ఉపాధ్యక్షులు స్వామి, సీనీయర్ సభ్యులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఓటర్ అవగాహన ప్రచారం



**గూడూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలలో ఈనెల 2 నుండి ఓటరు అవగాహన ప్రచారరథం పర ్యటిస్తుందని తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. 'క్రమ బద్దమైన ఓటరు విద ్య-ఎన్నికల విద్య-భాగస్వామ్యం' (ఎస్‌విఇఇపి) కార ్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రత్యేక ప్రచార రథాన్ని తిప్పడం జరుగుతున ్నదన్నారు. ఈ నెల 2 నుండి 10 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ ప్రచార రథం పర్యటిస్తుందని, పాఠశాలల ప్రాంగణాలు, గ్రామపంచాయతి కార్యాలయాల ప్రాంగణాల్లో ఈ ప్రచార రథం కార్యక్రమ నిర్వహణ ఉంటుందన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్న అవగాహన కల్పించడంతో పాటు ఎన్నికల సమయంలో ఉపయోగించే ఇవిఎం, వివిపాట్‌లను ఉపయోగించే తీరుపై కూడా ఓటర్లకు అవగాహన కలిగిస్తారని తెలిపారు. గ్రామాలలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నవగ్రహ పూజలు

**కేసముద్రం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**



కేసముద్రంలోని వీరబ్రహే ్మం ద్ర స్వామి ఆలయంలో అభయాంజనే యస్వామి, నవగ్రహ దేవతా మూర్తులు, ద్వారపాలక విగ్రహ యంత్ర ప్రతిష్టాపన, శ్రీచక్ర యంత్ర ప్రతిష్టాపన, శిఖర కలశస్థాపన మహో త్స వంలో భాగంగా శుక్రవారం జలా ధివాస కార్యక్రమం నిర్వహించారు. ఇదేక్రమంలో హోమాలు కూడా నిర్వహించారు. అనంతరం అభయాంజనే యస్వామి, నవగ్రహ దేవతా మూర్తులను పట్టణంలో ఊరేగించారు. కాగా ఈనెల 2న దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్టాపన వేడుక ఉంటుందని, ప్రతిష్టాపన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార ్యక్రమాలకు హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

## బోధకాలు బాధితులకు కిట్ల పంపిణీ

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త**

బోధకాలు బాధితులకు తాళ్లపూసపల్లి గ్రామంలోని పల్లెదవాఖానాలో వైద్యాధికారి శ్రీలత ఆధ్వర్యంలో శుక్రవారం సర్పంచ్ రావుల విజితరవిచందర్‌రెడ్డి యంయండిపి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోదకాలు రాకుండా వైద్యులు ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బోదకాలుతో బాధపడుతున్న వారు సరైన జాగ్రత్తలు పాటించేలా వైద్యులు, సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, బాధితులు పాల్గొన్నారు.



# చెట్లే మానవాళి మనుగడకు తొలిమెట్లు



**నల్లబెల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త**

మొక్కలు నాటి చెట్లుగా తీర్చిదిద్దడం చేతనే మానవాళి మనుగడకు తొలిమెట్లుగా నిలుస్తాయని మండలంలోని నందిగామ ప్రభుత్వ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ఉమ పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నందిగామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యత జరగాలంటే వనమహోత్స వం జరగడంతో పాటు మొక్కల సంపద పెరగాలని ఆమె పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి బాధ్యతగా, తనవంతుగా మొక్కలు నాటి ప్రజా శ్రేయస్సు కోసం, ప్రకృతి రమణీయతకు, వాతావరణ సమతుల్యతకు దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, పర్వీన్, ఫాతిమా, సునిత, కిషన్, సుచరిత, శ్రీను, రాంబాబు, వీరాచారి, సిఆర్‌పిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు, రేపు ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెన్ డే



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 2, 3వ తేదీలు (శని, ఆదివారము) రెండురోజులు ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపెన్ డే నిర్వహింబడుతుందని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జనగామ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్‌లలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, బూత్ లెవల్ అధికారులందరు తమతమ పోలింగ్ స్టేషన్ పరిధిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. అక్టోబరు 1, 2023 నాటికి పద్దెనిమిదేళ్ల నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని, ఇందుకుగాను ఫారం-6నందు పూర్తి వివరాలతో నింపి నమోదు ఓటు హక్కు నమోదు కొరకు సంబంధిత బూత్ లెవల్ అధికారులకు అందించాలని ఆయన కోరారు. లేదా వెబ్‌సైట్ లేదా ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కోరారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫారం 7, నివాసం మార్పు సవరణలు ఉన్నట్లయితే ఫారం 8 ద్వారా నమోదు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# బీజేపీ కన్నుసన్నల్లోనే బీఆర్ఎస్ పార్టీ..!

## వీటి ఓటమియే సీపీఐ లక్ష్యం..!!

## సీపీఐ జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

జనగామ టౌన్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :

అధికార దాహం కొరకు బీజేపీ చేస్తున్న కుటిలయత్నాలకు తట్టుకోలేక బీజేపీకి లొంగిపోయి వారి కనుసన్నల్లో పనిచేస్తున్న బీఆర్ఎస్, బీజేపీని ఈ రాబోయే ఎన్నికల్లో ఓడించడానికి అందరు ప్రయత్నం చేయాలని సీపీఐ జాతీయ పార్టీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ జనగామ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో జరుగగా వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపన్న వర్గాల కోసం పనిచేసే లక్ష్యంతో తమ ఎజెండాను అమలుపర్చడం కోసం ప్రజలపై కఠిన నిర్ణయాలు తీసుకొంటున్నారని, ఇది బీజేపీకి అలవాటుగా మారిందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తానని ప్రజలను నమ్మకం కలిగించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత చంద్రశేఖర్‌రావు తమ కుటుంబాన్ని రక్షించుకోవడం కొరకు ఈడీ మోడీల దాడులు తగ్గడం కొరకు బీజేపీతో మమేకమై అనుకూలమైన పద్ధతుల్లో వ్యవహరిస్తూ మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యునిస్టులను దూరం చేయడం ఆ పార్టీ పట్టిన భావ దారిద్ర్యానికి నిదర్శనమన్నారు. ప్రతీ సీపీఐ పార్టీ కార్యకర్త ప్రజాస్వామ్య వ్యక్తులు భావ సారూప్యత గల వారితో చర్చించి బీజేపీ బీఆర్ఎస్‌ను ఓడించడానికి కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు చాలా కీలకమని, మతోన్మాద బీజేపీతో బీఆర్ఎస్ జతకట్టడం వలన ప్రమాదం మరింత ముంచుకొచ్చిందని, సీపీఐ పార్టీతో సీపీఎం కలిసొచ్చే వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని స్వతంత్రంగా పోటీ చేయాలని, అందుకోసం ప్రతీ సీపీఐ పార్టీ కార్యకర్త రాజకీయ లక్ష్యం నెరవేర్చడం కోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో కూడా అవసరమైతే పార్టీని రక్షించుకోవడంకోసం ఏదో ఒక ఎమ్మెల్యే సీటుకు పోటీచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్దన్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు జువారి రమేష్, సొప్పరి సోమయ్య, రావుల సదానందం, పాతూరి ప్రశాంత్, గుంటి కుమారస్వామి, తోట రమేష్, బంటుపాండు, చామకూర యాకూబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# పలు గ్రామాలను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ అధికారిని కే.కల్పన మండలంలోని పలు గ్రామాలను శుక్రవారం సందర్శించారు. నాలుగు సంవత్సరాలు సర్వీసును పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగాలు క్రమబద్ధీకరణ కానున్నాయి. వారి యొక్క పనితీరు పరిశీలించేందుకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ అధికారి పత్తినాయక్‌తండా, బాపునగర్, సూర్యపేటతండా, గొల్లపల్లి, బోడమాణిక్యంతండా, పాపయ్యపేట, ధర్మతండా గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో కార్యదర్శుల పనితీరు, ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే ఆయా గ్రామాల్లోని నర్సరీ కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు స్మశానవాటికలు, పారిశుద్ధ్య నిర్వాహణ తీరు, వర్మికంపోస్టు, ఎవెన్యూప్లాంటేషన్ వంటివి పరిశీలించారు. ప్రభుత్వం జారి చేసిన నియమనిబంధనల మేరకు పనులు జరిగాయా లేదా అని తెలుసుకున్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శుల పనితీరు ఎలా ఉందో పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, పంచాయతీ కార్యదర్శులు నిట్టు, భరత్, జ్యోతి, మాలతి, రంజిత్, శ్యాంప్రసాద్, అశోక్‌కుమార్, శ్యామ్ పాల్గొన్నారు.



# ఓటరు జాబితాలో పౌరులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## నేడు, రేపు ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

## అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన వారే నమోదు చేసుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నేడు, రేపు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాలో అందుబాటులో ఉంటారని, అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజలు ప్రత్యేక క్యాంపులను వినియోగిస్తూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.



# ఆలయ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రంను విడుదల చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈనెల 5,6,7,8 తేదీలలో ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ట్రస్ట్ మెంబర్లు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిఎంఆర్ఎం జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా ఆలయ నిర్మాణం కోసం గణపురం పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి రూ. 51116, ఈగ రవికిరణ్ రూ. 50016, ఆకుల శ్రీను రూ. 50016, మాడ హరీష్‌రెడ్డి రూ. 50016, బొద్దుల తిరుపతి రూ. 50016, హరిగొప్పుల తిరుపతిరావు రూ. 50016, మెతుకుపల్లి లింగారెడ్డి రూ. 50116లను విరాళంగా అందజేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

## జిల్లా వైద్యాధికారి అంబరీష



మహబూబాబాద్, సెప్టెంబర్01, ప్రభాతవార్త

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి ఎ.అంబరీష హెచ్చరించారు. శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్త్రీ,పురుషుల మధ్య వివక్ష ఉండకూడదని మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సమాజంలో ఆడ శిశువులను చంపడం చట్టరీత్య నేరం అన్నారు. స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో ఉమాగౌరి, సిడిపివో డేబోరా, పిఒ నరేష్, కెవి రాజు, రుక్ముద్దిన్, పృధ్వి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి లోక్ అదాలత్‌లు ప్రారంభం

## జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ పి.నారాయణ బాబు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నేడు జరిగే లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ పి.నారాయణ బాబు అన్నారు. ఆదేవిధంగా రేపటి నుండి 8వ తేదీ వరకు డైలీ లోక్ అదాలత్ జరుగుతుందని, సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని జడ్జీ తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో ప్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటర్ ఆక్సిడెంట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మెయింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. కావున ప్రజలు, ప్రజాప్రతినిధులు, న్యావాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆర్టీసీ కార్పోరేషన్, చిట్‌ఫండ్ కంపెనీల వారు నేడు శనివారం జరుగబోయే ముందస్తు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, డిసాస్టర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన కేసులు ప్రతి రోజు పరిష్కరించబడతాయన్నారు. లోక్ అదాలత్‌ను ప్రతి రోజు నేటి నుండి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కావున కక్షిదారులు రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, కాలాన్ని వృధా చేసుకోకుండా సమస్యల్ని పరిష్కరించుకోవాలని జడ్జీ తెలిపారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయన్నారు. ఇలాంటి వాటికి అప్పీల్ కూడా ఉండదన్నారు. ఇంతకుముందు కోర్టు ఫీజు చెల్లించిన యెడల తిరిగి ఫీజులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.